# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 25-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:103 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లను ట్యాపింగ్ చేశారో స్పష్టం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నేడు సిట్ ముందు హాజరై ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.

### నేను డ్రగ్స్ అమ్మలేదు...

డ్రగ్స్ వ్యవహారంలో అరెస్టయిన నటుడు శ్రీరామ్, తాను మత్తుపదార్థాలు కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. అయితే, తాను వాటిని విక్రయించలేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్న శ్రీరామ్‌ను పోలీసులు మంగళవారం ఎగ్మోర్ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఆయన తొలిసారిగా మీడియాతో మాట్లాడారు.




### "పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో
# ముందుకు పోతాం

**స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం.. ప్రక్షాళన షురూ..**

- పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లా పనిచేయాలి
- 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్
- బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి.. పార్టీ నేతలు ఐక్యంగా పనిచేయాలి
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో సీఎం కీలక వ్యాఖ్యలు
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్24,(నిజం చెపుతాం) పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని తెలిపారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి.. పార్టీ నేతలు ఐక్యంగా పనిచేయాలని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. ఈ మేరకు పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు"పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు పోతాం. పార్టీ, ప్రభుత్వం జోడేదుల్లా పనిచేయాలి. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి సమర్థ వంతంగా తీసుకెళ్లగలుగుతాం. పార్టీ నిర్మాణంపైన పీసీసీ దృష్టి సారించాలి. పార్టీ నాయకులు అంతా ఐక్యంగా పని చేయాలి. మరో సారి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చేలా అంతా పని చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### గోదావరి-బనకచర్ల అంశంపై ప్రభుత్వ పెద్దలకు
# అవగాహన లేదు

**రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు హరీశ్ రావు సవాల్**




- తెలంగాణ ప్రభుత్వ రైతు భరోసా సంబరాలపై హరీశ్ రావు తీవ్ర విమర్శ
- రైతులకు కష్టాలు మిగిల్చి ఉత్సవాలు చేసుకుంటున్నారని మండిపాటు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం 11 సార్లు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేసిన హరీశ్
- రూ.80 వేల కోట్లు పంపిణీ చేసినా ఏనాడూ సంబరాలు చేసుకోలేదని వెల్లడి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

### భారత్-పాక్
# క్రికెటర్ల ఆలింగనం..




ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ అబ్బాస్ కలిసి ఒక వికెట్‌ను సాధించి, మైదానంలో ఆనందాన్ని పంచుకున్నారు.

- కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఇషాన్ కిషన్, మొహమ్మద్ అబ్బాస్ జంటగా వికెట్
- వికెట్ తీశాక ఒకరినొకరు ఆలింగనం చేసుకున్న భారత్, పాక్ ఆటగాళ్లు
- యార్క్‌షైర్‌పై అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ మెరుపు అర్ధశతకం
- నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఆడుతున్న కిషన్, అబ్బాస్
- కౌంటీ మ్యాచ్‌లో అరుదైన దృశ్యం
- భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్

### సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల
# ఏర్పాట్లపై పొన్నం సమీక్ష




సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, స్థానికులు, భక్తుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు.

- మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు
- రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విన్నపం
- అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### విమానం బ్లాక్ బాక్స్ ను
# విదేశాలకు పంపలేదు

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు.




- అహ్మదాబాద్ విమాన ప్రమాద బ్లాక్ బాక్స్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ
- బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపారన్నది కేవలం ఊహాగానాలేనని వెల్లడి
- భారత్‌లోనే ఏఏఐబీ ఆధ్వర్యంలో బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరుగుతోందని స్పష్టం
- ప్రమాద కారణాలపై దర్యాప్తునకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని
# సిద్ధం చేయాలి

**- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటివి రానున్నాయని ప్రస్తావన**

- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లున్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- త్వరలో మార్కెట్, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చర్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని సిద్ధం చేయాలని సూచన
- కష్టపడి పనిచేస్తేనే పార్టీలో పదవులు వస్తాయని స్పష్టం
- భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి




హైదరాబాద్,జూన్24,(నిజం చెపుతాం) భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసుకోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు.

### కాళేశ్వరం, ట్యాపింగ్ నివేదికలు
# బయటపెట్టాలి

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు ఈటల వాంగ్మూలం
- ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారో చెప్పాలన్న ఈటల
- హుజూరాబాద్, గజ్వేల్, మునుగోడు ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపణ
- ప్రభాకర్ రావు నియామకం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్య



# ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాలతో చేశారు?

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాల మేరకు ఫోన్లను ట్యాపింగ్ చేశారో స్పష్టం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నేడు సిట్ ముందు హాజరై ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.అనంతరం ఈటల మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గతంలో తన ఫోన్‌ను అనేక సందర్భాల్లో ట్యాప్ చేశారని ఆరోపించారు. “నేను హుజూరాబాద్‌లో పోటీ చేసినప్పుడు, 2023లో గజ్వేల్‌లో ఎన్నికల బరిలో నిలిచినప్పుడు అత్యంత దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్‌ను ట్యాప్ చేశారు. అంతేకాకుండా, మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మేం ఎవరితో సంభాషిస్తున్నాం, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నామనేది కూడా ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణలను సైతం కాల్ డేటాలో పొందుపరిచారు. ధైర్యంగా ఎదుర్కోలేనివారే ఇలాంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడతారు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభాకర్ రావు నియామకంపై కూడా ఈటల రాజేందర్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. “ప్రభాకర్ రావు ఐపీఎస్ అధికారి కాకపోయినా, నిబంధనలకు విరుద్ధంగా ఆయనను ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. ఒక విశ్రాంత అధికారిని కీలకమైన పదవిలో అక్రమంగా కొనసాగించారు. మార్గదర్శకాలన్నింటినీ తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిది. ఈ వ్యవహారంలో కేవలం రాజకీయ నాయకులే కాకుండా, జడ్జిలు, మంత్రులు, పార్టీల ముఖ్య నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు” అని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ విభాగం మొత్తం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచిందని ఈటల విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను ఇప్పటికీ ప్రభుత్వం బయటపెట్టకపోవడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. “ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి దాదాపు ఏడాదిన్నర కావస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లాలూచీ పడకపోతే, ఈ విచారణ నివేదికలను ఎందుకు వెల్లడించడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి” అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

# ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు: రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ‘హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025’ (హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది,” అని ఆయన స్పష్టం చేశారు.జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. “ఏఏఐబీని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించనివ్వండి” అని ఆయన సూచించారు.ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందు క్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలకు రూ.95,351 కోట్లు ఖర్చు: భట్టి విక్రమార్క

హైదరాబాద్: రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు.గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడాతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. “రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం.దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం” అని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని సిద్ధం చేయాలి

భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నందున వాటిని అధిగమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటుచేసుకోనున్నాయని ఆయన పార్టీ నేతలకు వివరించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. “మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది” అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

# మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు

జూలై 13, 14 తేదీలలో జరగనున్న ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయా శాఖలు చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, వారికి ఆతిథ్యం ఇవ్వడంలో నగర ప్రజలు ఎప్పుడూ ముందుంటారని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి కోరారు.ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో, తలపై బోనాలతో అమ్మవారి దర్శనానికి వచ్చే మహిళా భక్తులకు ప్రాధాన్యతనిచ్చి, వారు త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలని, వీఐపీలు సైతం ఇందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఎదురైన చిన్న చిన్న సమస్యలను సమీక్షించుకొని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా దేవాలయం లోపల, వెలుపల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, లాల్ దర్వాజ బోనాలతో పాటు నగరంలోని సుమారు 3000 దేవాలయాల వద్ద జాతరలను విజయవంతం చేసేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో అదనపు మంచినీటి సరఫరా చేయాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రోడ్లు, అవసరమైన చోట్ల బీటీ రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసి, అనుభవం ఉన్న పోలీస్ ఇన్ స్పెక్టర్లను నియమిస్తే బందోబస్తు ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ హరిచందన, జాయింట్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీ రష్మి పెరుమాళ్, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జలమండలి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్-పాక్ క్రికెటర్ల ఆలింగనం- కౌంటీ మ్యాచ్‌లో అరుదైన దృశ్యం

ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ అబ్బాస్ కలిసి ఒక వికెట్‌ను సాధించి, మైదానంలో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఈ సంఘటన క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.  నాటింగ్‌హామ్‌షైర్, యార్క్‌షైర్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్ వేసిన ఒక లెంగ్త్ బంతిని యార్క్‌షైర్ ఓపెనర్ ఆడమ్ లిత్ ఎదుర్కోగా, బంతి బ్యాట్ అంచును తాకింది. వికెట్ల వెనుక ఉన్న ఇషాన్ కిషన్ ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. వికెట్ పడిన వెంటనే అబ్బాస్, కిషన్ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వీడియోను నాటింగ్‌హామ్‌షైర్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో “ది పర్ఫెక్ట్ స్టార్ట్!” అంటూ పంచుకుంది.ఇదే మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బ్యాట్‌తోనూ అదరగొట్టాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ అద్భుతమైన అర్ధశతకం సాధించాడు. సోమవారం యార్క్‌షైర్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ డామ్ బెస్, న్యూజిలాండ్ పేసర్ విల్ ఓరూర్కే వంటి అంతర్జాతీయ స్థాయి బౌలర్లున్నప్పటికీ కిషన్ తనదైన దూకుడు శైలిలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 98 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేశాడు. ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో సమాచారం ప్రకారం, ఇషాన్ కిషన్ రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌ల కోసం నాటింగ్‌హామ్‌షైర్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో అతను ట్రెంట్ బ్రిడ్జ్‌లో యార్క్‌షైర్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో పాటు, టౌంటన్‌లో సోమర్‌సెట్‌తో జరగబోయే మ్యాచ్‌కు కూడా ఆడనున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆటగాడు కైల్ వెర్రెయిన్ జింబాబ్వేతో రెండు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నందున, అతని స్థానంలో కిషన్ జట్టులోకి వచ్చాడు.

# రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు హరీశ్ రావు సవాల్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ‘రైతు భరోసా’ విజయోత్సవ సభల పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తూ సంబరాలు నిర్వహించుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి నైతిక అర్హత లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల కోసం ఏం చేసిందని ఈ ఉత్సవాలు జరుపుకుంటుందో చెప్పాలని ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము రైతులకు అందించిన తోడ్పాటును హరీశ్ రావు గుర్తుచేశారు. “మేము అధికారంలో ఉన్నప్పుడు 11 దఫాలుగా రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.80 వేల కోట్లు జమ చేశాం. కానీ, ఏనాడూ ఇలాంటి ఉత్సవాలు, సంబరాలు నిర్వహించుకోలేదు” అని ఆయన తెలిపారు. రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని నిజాయతీగా అందించాలనే లక్ష్యంతోనే ఆ కార్యక్రమాన్ని అమలు చేశామని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక ఇబ్బందుల సమయంలో కూడా, ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాల్లో కోత విధించినప్పటికీ, రైతులకు రైతుబంధు నిధుల జమ మాత్రం ఆపలేదని ఆయన నొక్కి చెప్పారు.కేసీఆర్ సారథ్యంలో తాము ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని హరీశ్ రావు అన్నారు. “నేడు దేశంలోని కొన్ని రాష్ట్రాలు రైతుబంధు తరహా పథకాలను అమలు చేస్తున్నాయంటే, దానికి కారణం కేసీఆర్ ముందుచూపే” అని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదే సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తావిస్తున్న గోదావరి-బనకచర్ల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కనీస అవగాహన కూడా లేదని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గానీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గానీ వస్తే తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లుతుందో వివరించడానికి తాను సిద్ధమని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం.. ప్రక్షాళన షురూ..

పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ అని తెలిపారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి.. పార్టీ నేతలు ఐక్యంగా పనిచేయాలని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. ఈ మేరకు పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ భేటీలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు”పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు పోతాం. పార్టీ, ప్రభుత్వం జోడేదుల్లా పనిచేయాలి. 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి సమర్ధవంతంగా తీసుకెళ్లగలుగుతాం. పార్టీ నిర్మాణంపైన పీసీసీ దృష్టి సారించాలి. పార్టీ నాయకులు అంతా ఐక్యంగా పని చేయాలి. మరో సారి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చేలా అంతా పని చేయాలి” అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.పార్టీ కమిటీలలో ఉన్న నాయకులు(గ్రౌండ్ లెవెల్ లో పని చేయాల్సిందేనని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పని చేస్తేనే పదవులు వస్తాయన్నారు. పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వారికి పదవులు ఇచ్చామని గుర్తుచేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీలు వంటి నామినేట్ పోస్టులు భర్తీ చేసుకోవాలన్నారు.పార్టీ నాయకులు క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచనలు చేశారు. “ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించింది. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నాం డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయి. నేను గ్రామాల్లోకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాను. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలి” అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరోవైపు మంత్రుల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.”స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత అంతా ఇంఛార్జ్ మంత్రులదే. నిధులు, బాధ్యతలు అన్నీ మీ దగ్గరే ఉన్నాయి. జిల్లాల ఇంఛార్జ్ మంత్రులు దృష్టిపెట్టడం లేదు. ఇది సరైనది కాదు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయండి అంట ఎందుకు పట్టించుకోవడం లేదు. వెంటనే జిల్లాల్లో పదవులు భర్తీ చేయండి” అని సీఎం రేవంత్ ఆదేశాలు ఇచ్చారు

# యాదాద్రీశుడిని దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్

యాదగిరిగుట్ట,జూన్24(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని మంగళవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు వేదా ఆశీర్వచనం అందించగా, ఏఈఓ రమేష్ బాబు స్వామివారి ఫోటో,లడ్డు ప్రసాదం అందించారు.



# ప్రచారం మీకు నష్టం మాకు..

డిండి జూన్24నిజంచెపుతాం :విత్తనం సంస్థలు తమ ఉత్పత్తులను ప్రచారం కల్పించడానికి రహదారులవెంబడి వున్న చెట్లనుఎంచుకుంటున్నాయి. ఈ చెట్లకు మేకులు కొట్టి బోర్డులను ఏర్పాటు చేస్తున్నాయి. ఇష్టా రాజ్యంగాబోర్డులఏర్పాటుతోపచ్చని ఆకులతో ప్రజలకు ప్రాణవాయువుఅందించే చెట్లకు తూట్లు పొడుస్తున్నారు.రంధ్రాలతో చెట్లకు హాని తలపెడుతున్నారు. ఏ గ్రామాల్లో,ఎటు చూసినా చెట్లపై ప్రచారచిత్రాల బోర్డులే దర్శనమిస్తున్నాయి.దీనిని నియంత్రించాలని పర్యాటక, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# ప్రతి ప్రైవేట్ స్కూల్, కార్పొరేట్ స్కూళ్లను మండల విద్యాశాఖ అధికారి సందర్శించాలి. డివైఎఫ్ఐ డిమాండ్

హుజూర్ నగర్ జూన్ 24 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూల్, కార్పొరేట్ స్కూల్ పై చర్య తీసుకోవాలివిద్య హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలి. అలాగే 25% పేద విద్యార్థులకు ఉచిత సీట్లు ఇవ్వాలి. డివైఎఫ్ఐ పట్టణ కమిటీ హుజుర్ నగర్.లిహుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రవేట్ స్కూల్ కార్పోరేట్స్ స్కూల్స్ యాజమాన్యం పనిచేయాలని డివైఎఫ్ఐపట్టణ కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐపట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ ఎంఈఓకి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐపట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో అధిక ఫీజులు నియంత్రణ ,ప్రైవేట్ స్కూల్లో పాఠ్యపుస్తకాల అమ్మరాదు . అర్హత కలిగిన టీచర్స్ నియమించాలి, స్కూల్ బయట ఫీజుల గురించి నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి,ఫిట్నెస్ కలిగిన బస్సులో నడిపించాలి, అగ్ని ప్రమాదాలు కాకుండా సేఫ్టీ ఉండాలి, ల్యాబ్స్ లైబ్రరీ గ్రౌండ్, టాయిలెట్ సరిపడా తరగతి గదులు కనీస మౌలిక వసతులు లేవన్నారు.అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్, పాఠశాలలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి ఈ పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కి 25% ఉచితంగా విద్యా నీ అందించాలి. స్కూల్ బయట ఒక రూమ్ తీసుకోని దాంట్లో పెట్టి



విక్రయలు జరుపుతున్నారు, అలాగే కొత్తగా స్కూల్ లో అడ్మిషన్ కి వచ్చిన విద్యార్థుల నుండి వేల రూపాయలు అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తున్నారు అలాగే స్కూల్ యూనిఫామ్, షూస్, టై, ఐడి కార్డు పేరుతో కూడా డబ్బులు దండుకుంటున్నారు కావున ఒకసారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అధిక ఫీజులా దందా ఆపాలి. అలాగే మండల విద్యాశాఖ అధికారి ప్రతి స్కూలు విజిట్ చేయాలని అర్హత లేని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని అని అన్నారు లేకపోతే డివైఎఫ్ఐపట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రామాల అనిల్, టౌన్ కమిటీ సభ్యులు రాజేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, జూన్ 24 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులు చావా వీరబద్రరావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని 300 మంది నిరుపేదలకు మంగళవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేయాలనే తప్పనతో లయన్స్ క్లబ్ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మదు, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి యూసుఫ్, సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, లక్మారెడ్డి, శ్రీను, వెంకట్రెడ్డి, విశ్వనాదం,



కోటేశ్వరరావు, ఆదిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ ధనం పచ్చదనం వన మహోత్సవం

హుజూర్నగర్ మండలం జూన్ 24 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో వేచి ఉన్న శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం నందు శ్రీయుత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజుమొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని చెట్లు నాటితే వనవృక్షమై వర్షాలు బాగా కురుస్తాయని ఆలోచించి భక్తి భావంతో ఈ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య హరీష్ కుమార్ కోలా కృష్ణ ప్రసాద్ వేముల నరసింహారావు పెనుబేల్లి హనుమంతరావు మేరకు కవిత మరియు ఆలయ నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు హరీష్ కుమారచార్యులు కొత్త ప్రవీణ్ గుప్తా సురభి సైదులు సిహెచ్ నాగ



సైదులు కాశయ్య సైదులు అనసూయమ్మ మాసంపల్లి అంజయ్య. లక్ష్మీ కావ్య బాలలక్ష్మి ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల, జూన్ 24 (నిజం చెపుతాం న్యూస్): పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరవని, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా 23వ రోజు మంగళవారం మున్సిపాలిటీలోని 7వ వార్డులో తడి చెత్త- పొడ్డి చెత్త వేరుచేసే విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అప్పుడే ఆదర్శ మున్సిపాలిటీ తీర్చి దిద్దుకోవచ్చన్నారు. అనంతరం మురుగు కాల్వలలో పూడిక తీయించి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు, వీధి వ్యాపారుల సీఐజి



గ్రూపులుగా ఏర్పాటు చేయుటకు మెప్మా, ఆర్పీలు సర్వే నిర్వహించారు. వాటర్ ట్యాంకుల ద్వార సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్, వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాల బారిని పడొద్దు...

**- ప్రజలకు డ్రగ్స్ నివారణపై అవగాహన.**

నేరేడుచర్ల జూన్ 24(నిజం చెపుతాం న్యూస్):మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల చౌరస్తా లో ఎస్. ఐ. రవీందర్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై నేరేడుచర్ల పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎ. ఎస్. ఐ రాములు మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్



హెడ్ కానిస్టేబుల్, మహిళా హెడ్ కానిస్టేబుల్,కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య సభ్యులు గోపయ్య కృష్ణ ఈశ్వర చారి గురులింగం తదితరులుపాల్గొన్నారు

# డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ కళాజాత

గరిడేపల్లి జూన్ 24 (నిజం చెపుతాం) మంగళవారం రోజు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కల్మల్ చెరువు రోడ్డు చౌరస్తా లో ఎస్ ఐ చలికంటి నరేష్ ప్రజలకు డ్రగ్స్ నివారణపై గరిడేపల్లి పోలీసు సిబ్బంది, పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ చలికంటి నరేష్ మాట్లాడుతూ మన పిల్లలు మన యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ రహిత గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎఎస్ఐ జగన్, జబర్దస్త్ ఫేమ్ కళాకారుడు కర్తానందం, హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మీ నరసయ్య, అక్బర్ అలీ,



కానిస్టేబుల్ ప్రశాంత్, అవినాష్, కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, కృష్ణ, ఈశ్వర చారి, గురులింగం పాల్గొన్నారు.

# పొనుగోడు లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

గరిడేపల్లి జూన్ 24 (నిజం చెపుతాం) మంగళవారం రోజు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ వసంతం లోపు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ, మండల కమిటీల ఏర్పాటు కొరకై పిలుపునివ్వడం జరిగింది. అట్టి కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ పొనుగోడు గ్రామంలో సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు సూచనలతో, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, ఏపూరి రాజు జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ సూచనలతో, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుర్రి వెంకన్న మాదిగ, కొత్తపల్లి రవి, ఆలంపల్లి శేఖర్ ఇన్చార్జిల బాధ్యతలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పొనుగోడు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షునిగా కుర్రి శివ ని ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా కత్తి గురవయ్య, చిలక సందీప్, అప్పికట్ల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా నందిపాటి రమేష్, సహాయ కార్యదర్శి మామిడి రాజు, రాం ప్రశాంత్, కోశాధికారి నందిపాటి సైదులు, సోషల్ మీడియా చిటికెల రాహుల్, ఇరుగు అనిల్, నందిపాటి గోపి, ఆర్గనైజర్ సెక్రెటరీలుగా అవిరెండ్ల వాసు, పంగ నరేష్ , మధ్యమడుగు అరవింద్, నందిపాటి వెంకటేశ్వర్లు (మంకయ్య ),అధికార ప్రతినిధులుగా చిటికెల రాజు, నందిపాటి రాజు, కోఆర్డినేటర్స్ కుర్రి బిక్షం, పంగకనక రత్నం, ఆదూరి కిరణ్, గౌరవ అధ్యక్షులుగా నందిపాటి



మల్లయ్య, పంగ ముత్తయ్య, చిటికెల ప్రేమ్, బచ్చలకూరి జానకి రాములు, నందిపాటి పెద్ద సత్తయ్య, నందిపాటి బంగారు వెంకటయ్య,గౌరవ సలహాదారులుగా నందిపాటి పెద్ద వెంకటయ్య, చిలక పిచ్చయ్య, రామ్ సుందర్ రావు, నందిపాటి వంక సైదులు, నందిపాటి ప్రభాకర్, కటారి భాగ్య రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు గ్రామ కమిటీ ఇంచార్జ్ కుర్రి వెంకన్న, కమిటీ సభ్యులుగా నందిపాటి భిక్షం, చిటికెల ప్రభుదాస్, ఆదూరి సాయి, నందిపాటి కార్తీక్, లంజపల్లి నవీన్, రామ్ సైదులు, నందిపాటి దావీదు, మీసాల రాజేష్, నందిపాటి కళ్యాణ్, చిలక వంశి, కత్తి వేణు, చిలక మనోహర్, పంగరాజు, నందిపాటి మహేష్, నందిపాటి అఖిల్, చిలక మనోజ్, నందిపాటి చిన్ని, చిలక రవి, అప్లికట్ల చింటూ, నందిపాటి గౌతం, కుర్రి సుధాకర్, రామ్ పవన్, అప్పికట్ల అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు, యువకులు, మహిళలు, విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జూన్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



ఎంఈఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## - పిల్లల భవిష్యత్తుకు కొరకు తోడ్పాటు అందిస్తా



నెరడిగొండ 24,(నిజం చెబుతాం న్యూస్ టుడే) నేరడిగొండ మండల కేంద్రంలో గల కస్తూరిభాగాంధీ పాఠశాలలో మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు హాజరయి రూ. 10 లక్షలతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో వర్షాకాలం సందర్భంగా నీటి వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని పిల్లల భవిష్యత్తుకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం



శేరిలింగంపల్లి, జూన్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ కు చెందిన ఓ తల్లి తన ఇద్దరు పిల్లలతో సహా ఆదర్శమైన ఘటన సోమవారం స్థానికంగా కలకలం రేపింది. రజిత (32) అనే మహిళ, తన కూతురు జ్యోతిక (10) మరియు కుమారుడు సుందర్ (8) తో కలిసి కనపడకుండా పోయారు. రజిత భర్త ప్రశాంత్ ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రజిత స్థానికంగా ఉన్న ఓ సూపర్ మార్కెట్లో క్యాషియర్ గా పనిచేస్తున్నారు.

# మియాపూర్ లో ఘోర ప్రమాదం.. వ్యక్తి స్పాట్ డెడ్.



శేరిలింగంపల్లి, జూన్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొండాపూర్ నుండి బైక్ పై వస్తున్న పవన్ కుమార్ ను ఆఫీస్ పెట్ ఫ్లైఓవర్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన స్కూల్ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన ఘటన స్థలం నుంచి బస్సు డ్రైవర్ పరారయ్యాడు.

# వైద్య ఖర్చులకు బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం



మాడ్గుల, జూన్ 24(నిజం చెవుతాం): మాడ్గుల మండలం లోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార చందు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్టలో నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు కొప్పుల శివ కుమార్గౌడ్5,000 రూపాయలు,శ్రీరాములుగౌడ్ 5000/, తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య1000/ రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్,గ్యార శ్రీకాంత్ దితరులు పాల్గొన్నారు.

# మీ సోషల్ మీడియా ఖాతాలు 'పబ్లిక్' చేయండి...

అమెరికాలో విద్య, వృత్తి విద్య లేదా సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొనాలని భావించే భారతీయ విద్యార్థులు, ఇతరులకు ఒక ముఖ్యమైన అప్‌డేట్. ఎఫ్, ఎం, జే నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా పెంచాలి

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24(నిజం చెపుతాం)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్ లక్ష్యం సాధించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంభూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం ప్రత్యేక రైలు

## - డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి టూరిజం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 24(నిజం చెపుతాం)తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 05 వ తేదీ నుండి జూలై 13 వ తేదీ వరకు ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ వివరాలు ఐదు జ్యోతిర్లింగ యాత్ర ఎస్సీ జెడ్బి జి 43 ఉజ్జయిని మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్ త్రయంబకేశ్వర్ భీమశంకర్ ఘృష్ణేశ్వర్ ఈ యాత్రలో మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్ త్రయంబకేశ్వర్ భీంశంకర్ ఘృష్ణేశ్వర్ ఎల్లోరా మోవ్ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ డ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలురైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281495843,9281030750,9281030749 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు %ఙఙఙ.ఱతీష్‌శీబతీఱఅం.ఱఅ% వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు.

# ఫరూక్ నగర్ మండల బీసీ సేన అధ్యక్షురాలు జక్కుల జలజ

## - కమ్మదనం గ్రామంలో బీసీ సేన మహిళ కమిటీ ఎన్నిక

షాద్ నగర్ జూన్ 24( నిజం చెపుతాం) బీరోజు రోజుకి మహావృక్షంలో ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతూ ఉన్న మహిళల బీసీ సేన శక్తి రెట్టింపు అవుతున్న సమయం ఇది. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావాలి బిసి అంటే వెనుకబడిన తరగతుల వాళ్ళు కాదు అన్నింటిలో మీకు వెనకాల మేమున్నాము మేము లేనిదే మీరు లేరు అని ప్రతి ఒక్క మహిళలో చైతన్యం తీసుకొని వస్తున్నా మన ఫరూక్ నగర్ మండలం అధ్యక్షురాలు జక్కుల జలజ తెలిపారు. ప్రతి ఒక్క గ్రామం కూడా అభివృద్ధి కావాలని. స్త్రీలే కాదు పురుషులు కూడా మేము ఒక మహా యుద్ధభేరిగా తరలి మీకు తోడుగా నిలబడతామని కమ్మదనం గ్రామస్తులు తెలియజేశారు.ముఖ్య అతిథులు జిల్లేడు చౌదరిగుడా మండలం మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్, షాద్నగర్ టౌన్ అధ్యక్షురాలు కాటం భాగ్యలక్ష్మి గౌడ్, ఫరూక్ నగర్ మండలం మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్గ్రామ కమిటీ సభ్యులు, అధ్యక్షురాలు. పిచ్చకుంట్ల శోభ, ఉపాధ్యక్షురాలు ధూండ్లపల్లి లక్ష్మమ్మ ప్రధాన కార్యదర్శి గుండ్రాతి లావణ్య, కార్యదర్శి గడ్డమీది లావణ్య సహాయక కార్యదర్శి దేవగిరి విజయం గార్లని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.





# ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 24(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు జుకల్ శివారులోని ఆడిటోరియం కన్వెన్షన్ హాల్ నందు మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలనే ఉద్దేశంలో భాగంగా మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ→రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని →పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు →ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే



అన్నారు.→ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యే గారితో అన్నారు.ఈ



కార్యక్రమంలో వారితోపాటు పాటు హౌసింగ్ డిప్యూటీ ఇంజినీర్ సతీష్ చంద్రతివారి, ఎఇ సత్యనారాయణ, అంకుష్ ,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,కాంగ్రెస్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 24(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల లో యోగ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున గ్రామ యువకుడు మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారి వీరాభిమాని,పాఠశాల పూర్వ విద్యార్థి సాయిలు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ ఉచితంగా బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కె రవీందర్, ఉపాధ్యాయులు కాశినాథ్, ధన్సింగ్, సత్తయ్య, సాయిలు, కుమార్, పెద్ద సాయిలు, మారుతి నాయక్, బి. సాయిలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యార్థులు మంచి విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి





### - పాఠ్యపుస్తకాలు సామాగ్రి పంపిణీ చేసిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 24(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల గిరిజన బాలుర పాఠశాల వసతి గృహంలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం విద్యా పై ప్రత్యేక శ్రద్ధ పనీచేస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా విద్యను ఎక్కువగా శ్రద్ధ చూపిస్తున్నామని విద్య ఉంటేనే ఏదైనా సాధిస్తారని ఉద్దేశంతో ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు అలాగే గురుకుల పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కావలసిన నిత్యవసర సామాగ్రిని మొత్తం 14 వస్తువులను విద్యార్థులకు అందించింది అందులో పెట్టే,ప్లేట్,గ్లాస్,కర్రీ బౌల్,చెంచా, బెడ్ షీట్,కార్పెట్,టవలు,స్పోర్ట్స్ డ్రెస్,నైట్ డ్రెస్,నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు,బనియన్,టవల్ వంటి నిత్యఆవసర వస్తువులు పాఠశాల ప్రారంభమైన మొదటి వారంలోనే అందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల నుండి విద్యార్థుల డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే డైట్ కాస్మోటింగ్ చార్జీలను 40 శాతానికి పెంచడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు కావున ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల ఇంత శ్రద్ధతో విద్యార్థులకు అన్ని విధాలుగా అవసరమయ్యే వన్ని అందుబాటులో ఉంచారు కనుక విద్యార్థులందరూ మంచి విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అలాగే ఉపాధ్యాయులకు మన నారాయణఖేడ్ నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గిరిజన విద్యార్థుల హాస్టల్ ప్రధానోపాధ్యాయులు బాలమణి, వినోద్ పాటిల్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, పట్లోళ్ల నాగిరెడ్డి, శ్రీకాంత్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ అన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే ధర్నా

### - సెయింట్ ఆన్స్ స్కూల్ ను సీజ్ చేసిన ఎంఇఓ బాపిరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 24 ( నిజం చెపుతాం) అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు సెయింట్ ఆన్స్ స్కూల్ ను మంగళవారం కాప్రా ఎంఈఓ బాపిరెడ్డి సీజ్ చేసారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు.



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్ ,సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అత్యవసర డ్రైనేజీకై కార్పొరేటర్ కలిసిన నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం నాయకులు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 24 ( నిజం చెపుతా%శీ%) నెహ్రూ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్తినేని జగదీష్ వారి కమిటీ సభ్యులు కార్పొరేటర్ శ బండారు శ్రీవాణి వెంకటరావు ను కలిసి కాలనీలో అత్యవసరంగా డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిని చేశారు. ఈ అంశంపై కార్పొరేటర్ వెంటనే స్పందించి, నేడు నెహ్రూ నగర్ బస్తీలో పర్యటించారు. బస్తి వాసుల సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ తో పాటు మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్ కూడా పాల్గొన్నారు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు బస్తి వాసులకు హామీ ఇచ్చారు తక్షణమే ఒక డ్రైనేజ్ లైన్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, దీనికి సంబంధించిన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని



జగదీష్, ఉప్పలయ్య, సురేష్, ముత్యం తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు

### - ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం.. ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 24(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం రోజుకి రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్య లు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి అధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి,టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ఇందిరమ్మ రాజ్యం అని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు..



ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.. రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు.. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు.. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 24(నిజం చెపుతాం) నారాయణఖేడ్ ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు 156 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 165 చెక్కులను మంగళవారం రోజున లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధితో లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నా మని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. రాజీవ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి 10 లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు తదితర మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్య - అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమ పోస్టర్ విడుదల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 24 (నిజం చెపుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఎడిసి ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో టిజిఏఎన్.బి.సిఐ రామ్ ప్రసాద్, ఎస్ ఐ చెన్నరాయుడు, రాజేష్ తదితర మాదకద్రవ్య వినియోగ నిరోధక అధికారులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ని సందర్శించి విద్యార్థులకు పర్యవసనాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమం తాలూకూ పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఎడిసి సమన్వయ కర్త డా.ఆర్ చంద్రసాగర్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమున తదితర




అధ్యాపకులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల లో జులై 27న బోనాలు...

### - ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవలు జరుపుకోవాలి
### - కొత్త చెందర్ గౌడ్, కొత్త రవి గౌడ్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 24 (నిజం చెపుతాం)తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ మన సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగిది.రాష్ట్ర పండుగ బోనాల జాతరకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చెంగిచెర్ల ముస్తాబవుతోంది. జులై 27న ఆదివారం బోనాల వేడుకలు జరుపుకొనుటకు గ్రామ పెద్దలు,మాజీ కార్పొరేటర్ కొత్త చెందర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ భర్త, చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవి గౌడ్,మాజీ క-ఆఫక్షన్ సభ్యులు రంగ బ్రాహ్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్ మరియు కుర్రి శివశంకర్, కొత్త శ్రీశైలం గౌడ్, కొత్త గోపాల్ గౌడ్,కొత్త విక్రమ్ గౌడ్, కుర్రి మహేష్, వివిధ కుల సంఘాల



పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, కాలనీల ప్రెసిడెంట్లు సెక్రటరీలు తదితరులు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం కొత్త చెందర్ గౌడ్, కొత్త రవి గౌడ్ లు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా భావించే మన బోనాల పండుగను చెంగిచెర్ల గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరడమైనది.

# రోజిఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పలకపెన్సిల్లు అందజేశారు

హుజూర్ నగర్ జూన్ 24 నిజం చెపుతాం న్యూస్రోజు ఫౌండేషన్ ఆధ్వర్యంలోస్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్యాల వీధి నందు మక్కెన మరియా రోజి ఫౌండేషన్ ఫౌండేషన్ ఒంగోలు అధ్యక్షులు థామస్ మక్కెన విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పలక పెన్సిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు థామస్ మక్కెన గారు మాట్లాడుతూ ఇలాంటి అదృష్టం రావటం నాకు ఎంతో సంతోషమని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని వారికి అండగా ఉండటం కోసం ఇలాంటి కార్యక్రమం ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో చేపట్టామని ఈ యొక్క కార్యక్రమానికి నాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు రామ తారక, ఉపాధ్యాయులు కళావతి, షర్మిల, స్వర్ణలత, సి ఆర్ పి సైదులు, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

# రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం

మాడ్గుల, జూన్ 24(నిజం చెపుతాం):మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి 51,000/రూపాయాల ఆర్థిక సహాయాన్ని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్తలకొండపల్లి తాజా మాజీ జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ కుమారుడు డాక్టర్ అకిల్ ఎల్లమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలత జంగయ్య యాదవ్, తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ పబ్బు లక్ష్మమ్మ యాదయ్య గౌడ్ పగడాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ మరియు ప్రాథమిక పాఠశాల లో నోట్ బుక్ లకు పంపిణి





లోకేశ్వరం,జూన్ 24 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామం లోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులందరికీ మంగళవారం ద్యావతి రమ రవికుమార్ దంపతుల కుమారుడు రిత్విక్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేశారు. పుట్టినరోజు అనగానే దుబార ఖర్చులతో డబ్బులు వృథా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం అనేది చాలా మంచి పని అని గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే అందరూ ముందుకు వచ్చి ఇలాంటి మంచి పనులు చేయాలనీ ఉపాధ్యాయులు గ్రామస్థులను కోరారు.

# ఘనంగా రైతు భరోసా సంబరాలు...

**- మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల జూన్ 24 (నిజం చెపుతాం న్యూస్):పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రైతుల పండుగ రైతు సంబరాల కార్యక్రమాన్ని నేరేడుచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకట రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది రైతులతో భారీగా ఊరేగింపు కార్యక్రమం జరిపి బాణాసంచా మిఠాయిలు పంపిణీ కార్యక్రమం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించిమాజీ జెడ్పిటిసి సభ్యులు రాపోలు నర్సయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నవెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భారత దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో జరిగిన విధంగా కేవలం 9 రోజులలో 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో రైతు భరోసానిధులను జమ చేయడం జరిగింది ఒక కోటి 49 లక్షల ఎకరాలకి నిధులను జమ చేయడం జరిగింది. ఇది రైతు ప్రభుత్వం గా వ్యవసాయం పైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదో ఇంతకంటే ఎక్కువ నిదర్శనం లేదు ఆర్థిక వ్యవస్థ పూర్తి దివాలాదీసి ఉన్నప్పటికీ జీతాలు అత్యవసర ఖర్చులకే నిధులు లేకున్నప్పటికిని ఖరీఫ్ సీజను మొదలవుతున్న తరుణంలో రైతులకు ఇబ్బందులు లేకుండా పెట్టుబడి సాయం అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు అందరూ కలిసి ఇంత క్లిష్టమైన కష్టకాలంలో కూడా రైతులు ఆదుకోవాలని లక్ష్యంతోటి తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసాని విడుదల చేసి రైతులకు వేయడం జరిగింది అదేవిధంగా గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఒకేసారి ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి దక్కింది పది సంవత్సరాల్లో 50 వేల కోట్ల ఖర్చు చేసామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీకి కేవలం సంవత్సర కాలంలోనే ఒక లక్ష 5వేల కోట్ల రూపాయలు రైతుల కోసం ఖర్చు చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదేవిధంగా రైతులకే కాదు యువకులకు మహిళలకి అన్ని వర్గాల ప్రజలకు ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నటువంటి ప్రభుత్వం ఈ ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి ఈ సీజన్లో రైతు భరోసా విడుదల చేయలేరని అతి నమ్మకంతో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులకి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికిని 9 వేల కోట్ల రైతు భరోసాన్నిధులను తొమ్మిది రోజుల్లో విడుదల చేసి బిఆర్ఎస్పార్టీ నాయకులకు చెంపచెల్లుమన్న విధంగా బుద్ధి చెప్పినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులు యువకులు, విద్యార్థులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ ఉంటే చూసి ఓర్వలేక రాష్ట్ర ముఖ్యమంత్రి ని మంత్రులను కాంగ్రెస్ నాయకులను అడ్డగోలుగా విచ్చలవిడిగా రెచ్చగొట్టే విధంగా మాటలు మాట్లాడుతున్నటువంటి కేటీఆర్ కి సరైన సమయంలో బుద్ధి చెప్పే అటువంటి అవకాశం వస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద అడ్డగోలు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు చూస్తూ ఊరుకోరు . ఇకనైనా టిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రజలు ప్రతిపక్ష స్థానం ఇచ్చారు ఆ ప్రతిపక్ష స్థానానికి హుందాతనంగా ఉండాలని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వం ముందుకు పోయే విధంగా సహకరించాలని చెతెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రాపోలునర్సయ్య



మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకలసందీప్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడికిపాటి సైదిరెడ్డి,మచ్చ శ్రీను మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రణ పంగ నాగయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరమాచినేని కృష్ణయ్య కోణతం చిన్న సీతారాంరెడ్డి ఆదిరెడ్డి, కృష్ణ రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు సైదులు, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రమాదేవి, మండల యూత్ అధ్యక్షులు వినోద్సీ,నియర్ నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు రహీముద్దీన్ అజయ్ ప్రవీణ్ పెరుగు నాగరాజు వెంకట సైదులు బుడిగ వెంకటేశ్వర్లు వెంకటయ్య రెడ్డిమామిడివెంకటిముక్కంటి,పాండయ్య,కృష్ణారావు, అఖిల్, జలీల్మోదల వెంకట సైదులు, శ్రీను, వీరబాబు, సాయి,బుర్రినరసయ్య,మధుకర్ రెడ్డి, నర్సిరెడ్డి, కనకాచారి,మాధవరెడ్డి, నాగరాజు,హరిబాబు, సురేష్కాలం సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వమే- కాంగ్రెస్ ప్రభుత్వం

**- జీళ్ళచెరువులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు**



పాలేరు, జూన్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం. పేద ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసింది. అనేక పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేసి ప్రజల మనసులను గెలిచి, స్థిరస్థాయిగా నిలబడిందని కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సోమవారం నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, లబ్ధిదారులందరూ నిర్మాణం చేసుకోవాలని కోరారు. ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కత్తి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం...

**- ప్రైవేటు పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూలు**
**- పాఠశాలలో యూనిఫామ్. పుస్తకాల విక్రయం**
**- విద్యా హక్కు చట్టానికి తూట్లు**
**- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు**
**-ఉదాసీన వైఖరి లో విద్యాశాఖాధికారులు**
**- ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు జూన్ 24 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీ పై ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .విద్య ను వ్యాపార ధోరణితో యజమాన్యాలు వ్యవహరిస్తుండటంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోందని, ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువు కే ఖర్చవుతుండడంతో పేద, మధ్య తరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థ ల్లో చదివించాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారని, విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులు వసూళ్లు చేస్తున్నారని. తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు.. పాఠశాలల్లో ఫీజుల కు తోడు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, నోట్బుక్ లు, బస్సు ఫీజు లంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది అంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయని కొంత మంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారని అన్నారు. మణుగూరు, మండలం లో ప్రభుత్వ విద్యాసంస్థలను మూసి వేసి ప్రైవేట్ , కార్పొరేట్ విద్యసంస్థలకు కట్టబెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని వారు మండి పడ్డారు.నకిలీ బ్రోచర్ల తోటి విద్యార్థులను తల్లిదండ్రులను తప్పు దోవ పట్టిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు అడ్మిషన్ల పేర్లతోటి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి దగ్గర ఉంచుకొని ఫీజు కడితే ఇస్తామని లేకుంటే ఇవ్వమని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినేలా నడుచుకుంటున్నాయని అన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి, విద్యార్థులను సమీకరించు కొని పోరాటం నిర్వహిస్తామని. గత ఏడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 40 శాతం వరకు ఫీజులను పెంచాయని దీనికి తోడు పుస్తకాలు, నోటు పుస్తకాల రేట్లు 30 శాతం పెరగడం తల్లి దండ్రులకు అదనపు భారంగా మారిందన్నారు.. మణుగూరు, కార్పొరేట్ పాఠశాల లో అడ్మిషన్ కోసం అధిక ఫీజులు వసూలు చేయడంతో తల్లిదండ్రులు



లబోదిబోమంటున్నారని ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించకపోతే ఎన్ ఎస్ ఎఫ్ తరపున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జి ఓ నెం (1) ప్రకారం ప్రభుత్వ పాఠశాల పుస్తకాల నే ప్రైవేటు పాఠశాలల్లో వినియోగించాలని, అడ్మిషన్ ఫీజు వసూలు చేయడానికి ఎలాంటి అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు ఎవరైనా వసూలు చేసినట్లు మా దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు చేపడతామని ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి తెలిపిన్నారు.ప్రవేట్ పాఠశాలల్లో యూనిఫామ్ పుస్తకాలు అమ్మితే చర్యలు తీసుకుంటాను. ఫీజులు నియంత్రించేందుకు తల్లిదండ్రులతో కలిసి ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కమిటీ లు వేయాలని సూచించారు అధిక ఫీజులు ఎవరు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్, యూత్ కార్యదర్శి గోగు సాయి, ములుగు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బాడిస సువాస్, వంశి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం




పాలేరు, జూన్ 24 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు పది వేల రూపాయలు అందజేత.మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన స్థానిక కాంగ్రెస్ నాయకులునేలకొండపల్లి మండలంలోని చెన్నారం, ముఠాపురం, నేలకొండపల్లి, బుద్దారం, చెరువు మాదారం, అజయ్ తండా, మంగాపురం తండా, నాచేపల్లి, బోదులబండ, అనాసాగరం, సుర్దేపల్లి గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పది వేల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు.మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# పీఎం ఉషతో ఉషస్సులు....!

**- ఇక డిగ్రీ కళాశాలలో బోధన మెరుగు**

భద్రాచలం జూన్ 24 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేంద్ర ప్రభుత్వ పథకము పీఎం ఉషా(ఉచ్చతార్ శిక్షా అభియాన్) తో పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టనుంది. ఈ పథకము ద్వారా కళాశాలకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే ఇందుకు కారణము. ఈ నిధుల ద్వారా కళాశాలలో ఈ సంవత్సరము బాలికల కొరకు అన్ని వసతులతతో కూడినటువంటి చక్కని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనేనిర్మించడంజరుగుతుంది మరియు కళాశాలలో అదనపు తరగతి గదులను కూడా నిర్మిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర కొర వసతుల నడుమ 1991లో ఏర్పాటయింది. గత 34 సంవత్సరాల నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుంది.ముఖ్యంగా పాల్వంచ కొత్తగూడెం లోని ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తోంది. కళాశాల అనతి కాలంలోనే అభివృద్ధి చెంది నాక్ 'సీ' గ్రేడ్ నుండి నాక్ 'ఏ'గ్రేడ్ పొందడమే కాకుండా 2024-25 సంవత్సరానికి అటానమస్ హోదాను పొందినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి కళాశాలగా నిలిచింది. 2024-25 సంవత్సరానికి దాదాపు కళాశాలలో 700 పైచిలుకు విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.దోస్త్ 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు మొదటి రెండో దశల తర్వాత జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది.కళాశాలలో సౌకర్యాలు%ొ%కళాశాల గత సంవత్సరం నాక్ "ఏ"గ్రేడ్ తో పాటుగా అటానమస్ హోదా పొందిన జిల్లాలోనే ఏకైక కళాశాల. కళాశాలలో సాంప్రదాయ కోర్సులు అయినటువంటి బిఏ బీకాం బీఎస్సీ బీఎస్సీ లైఫ్ సైన్స్, డైరీ సైన్స్ వంటి సాంప్రదాయ కోర్సులతో పాటుగా ఈ సంవత్సరం నైపుణ్య అభివృద్ధి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగింది.దానిలో భాగంగా బీకాంలో ఈ కామర్స్ ఆపరేషన్స్ ను కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగింది .ఈ కోర్సులను వ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన ఐఏఎస్,ఆదేశానుసారం ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగింది .ఈ కొత్త కోర్సులకు ఫీజులను ప్రభుత్వం భరిస్తుంది విద్యార్థులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు .ఈ కొత్త కోర్సుల ద్వారా విద్యార్థుల్లో మంచి నైపుణ్యాభివృద్ధి సాధించటంతో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయి.అదేవిధంగా కళాశాలలో ఎన్ సి సి యూనిట్ మరియు ఎన్ఎస్ఎస్ లో రెండు యూనిట్లు ఉన్నాయి.విద్యార్థులు ఎన్సిసిలో ఎన్ఎస్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత వారి ప్రతిభను బట్టి సర్టిఫికెట్ పొందిన తర్వాత వారికి ఉద్యోగాలలో మంచి వెయిటేజ్ లభిస్తుంది. కళాశాలలో అనుభవజ్ఞులైనటువంటి పీహెచ్డీ నెట్ సెట్ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందము మరియు విశాలమైనటువంటి తరగతి గదులు, మంచి క్రీడా ప్రాంగణము, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంతో పాటు,ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుంది.అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేసే కంప్యూటర్ ల్యాబ్,అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల డిజిటల్ లైబ్రరీ, ఆర్వో వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉంది. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ ప్రయోగశాలు కూడా కలిగి ఉన్నాయి.వివిధ క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులు%ొ%ఈ సంవత్సరం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో యూనివర్సిటీ స్థాయిలో లాన్ టెన్నిస్ వాలీబాల్ మరియు కిక్ బాక్సింగ్ వంటి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ




సంవత్సరం జిల్లా క్రీడా శాఖ నుండి కళాశాలకు దాదాపుగా మూడు లక్షల విలువ చేసేటువంటి క్రీడా సామాగ్రి జిల్లా కలెక్టర్,చేతులమీదుగా అందుకోవడం జరిగింది.ఈ సంవత్సరం రెండు లక్షల విలువ చేసే రైఫిల్ షూట్ పరికరాలను బాలబాలికల కోసం కలెక్టర్, అందించడం జరుగుతుంది. ఏజెన్సీ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ%ొ%ఇంత మంచి సౌకర్యాలు కలిగినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి అటానమస్ మరియు ఏ గ్రేడ్ కళాశాల అయినటువంటి మన కళాశాలలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోనే జాయిన్ చేయాలని ఆమె కోరారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 25 తో మూడోదశ అడ్మిషన్ల ప్రక్రియ ముగుస్తుందని చివరి గడువు కాబట్టి అందరూ కూడా తప్పనిసరిగా కళాశాలకు విచ్చేసి కళాశాలలో కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు సంప్రదించగలరని ఆమె తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. 9247864403,9550836631.

## ఎస్ బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**- ఎస్ బిఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంమణుగూరు శాఖ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రాస మల్ల వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:మణుగూరు, జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు శాఖ మేనేజర్ రాసమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటి వారి సౌజన్యంతో మంగళవారం శాఖా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేవి యా, సికిల్ సెల్ ఎనిమియా రోగుల కోసం ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో మణుగూరు మేముసైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అమూల్ శ్రీనివాస్, తమ్మిశెట్టి వాసు, పి జగన్ మోహన్, చిందుకూరి రామారావు, బ్యాంక్ సిబ్బంది, వ్యాపారస్తులు, బ్యాంక్ వినియోగదారులు..మొత్తం 27మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రక్తదానంతో ఆపదలో ఉన్న వారిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం బ్రాంచ్ మేనేజర్ మనోజ్, జానంపేట బ్రాంచ్ మేనేజర్ ప్రణీత్, టిడిపి సెంటర్ బ్రాంచ్ మేనేజర్ యుగంధర్, గీద మోహన్ రావు, టిజివిబి బ్రాంచ్ మేనేజర్ విద్యాసాగర్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మసాగర్ ప్రాజెక్టు నీళ్లు ఖమ్మం జిల్లాకు తరలింపు దుర్మార్గమైన చర్య






**- భద్రాద్రి రైతులకు అన్యాయం**
**- ప్రజా సమస్యలను విస్మరించే ప్రభుత్వం సిగ్గుపడాలి!**
**- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఫైర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : మణుగూరు, జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భద్రాద్రి జిల్లాకు చెందిన రైతులు ఎన్ని ఆశలతో ఎదురుచూస్తున్న సాగునీరు ఇప్పటికీ వారి పొలాలకు చేరకపోవడమే కాక, సీతారామ ప్రాజెక్టు నుంచి ఖమ్మం జిల్లా రైతులకు నీరు తరలించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "సీతారామ ప్రాజెక్టు ప్రారంభమైన ప్రాంతాన్ని విస్మరించి, గోదావరి జలాలను పొరుగు జిల్లాలకు తరలించడం అన్యాయంగా మాత్రమే కాక దుర్మార్గంగా మారింది" అని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్, మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు ఆరోపించారు. ముగ్గురు మంత్రులు పోటీ పడి ఖమ్మం రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, భద్రాద్రి జిల్లాలో లక్షల ఎకరాలకు నీటి తాకిడి లేకుండా పోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కె.సి.ఆర్ హయాంలో 90 శాతం నిధులతో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసిన విధానం దురుద్దేశపూరితమని విమర్శించారు. గతంలో సీతారామ ప్రాజెక్టును కెసిఆర్ తీసుకొచ్చినప్పుడు, లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. కాని ప్రస్తుతం గోదావరి జలాలను లింకు కెనాల్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు తరలించే కుట్ర జరుగుతోంది. భద్రాద్రిలో పూసుగూడెం వద్ద ఆరుగురు మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ఇప్పటి వరకు ఒక్క చుక్క నీరు ఇవ్వకపోవడం దురదృష్టకరం" అని అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, జూన్ 30న భద్రాద్రి జిల్లా పూసుగూడెంలో, ప్రాజెక్టు శిలాఫలకాన్ని ముఖ్యమంత్రి చిత్రపటంతో కలిసి పూలమాలలతో నివాళులర్పించి, "పిండప్రదానం" చేయడం ద్వారా నిరసన తెలుపుతామని రేగ కాంతారావు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు పాల్గొననున్న ఈ నిరసన, సాగునీటి కోసం రైతుల కేకలను ప్రభుత్వానికి వినిపించేలా ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలను విస్మరించే ప్రభుత్వం సిగ్గుపడాలి! అని ఆయన గట్టి హెచ్చరిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోసం.నరసింహారావు,అడపా అప్పారావు,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు ,తురక రామకోటి, కుంట.లక్షణ్ తదితరులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**- వ్యవసాయం,రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: బూర్గంపాడు జూన్ 24 (నిజం చెబుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఎడాదిన్నర కాలంలోనే అన్నదాతల ఆత్మగౌరవానికి రైతుల చెమటచుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్ణిస్తూతొమ్మిది రోజుల్లోనే 9బివేలకోట్ల రూపాయలను సుమారు 70బిలక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమజేసినందుకుగానూ కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపట్ల హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి రైతుల సమక్షంలో మండల కాంగ్రెస్ శ్రేణుల నడుమ పాలాభిషేకం మరియు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ యంత్రాంగం ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి స్థానిక మండల రైతులు,జిల్లా మరియు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఐ ఎన్ టి యు సి నేతలు,మాజీ ప్రజాప్రతినిధులు మండల పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రతినిధులు,పార్టీ యువజన శ్రేణులు,అభిమానులు పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా ఓనర్లకు మాస్ వార్నింగ్ ఇచ్చిన ఎస్సై జగదీష్, తహసిల్దార్

**- పడమర తండా, హైదరసాయిపేట, కాకరవాయి, ముజాహిద్ పురం,**
**- అక్రమంగా నడిపిస్తున్న, ఇసుక మాఫియా**
**- ఓనర్లకు,పర్మిషన్ గురించి తెలియపరిచారు**







తిరుమలాయపాలెం జూన్ 24 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రైతు వేదిక, లో ఇందిరమ్మ ఇండ్లకు తప్ప, అక్రమంగా ఇతరులకు తరలిస్తే, కఠిన చర్యలు తప్పవు, లైసెన్స్ లేకుండా, 18 సంవత్సరాల లోపు, డ్రైవింగ్ చేసే వ్యక్తి, డ్రైవర్ గా ఉండవలసింది, బండి పేపర్లు ఇన్సూరెన్స్, బ్రేకు, అన్ని పేపర్లు కరెక్టుగా ఉండాలి, లేదా తర్వాత సెక్షన్ లో ఏ రూపంలో రాస్తాను నాకే తెలియదు, జూపెడ బచ్చోడు బీరోలు బంధం పల్లి, ఊర్లలో నిదానంగా పోగలరు, ప్రజలు ఇబ్బంది కలిగేటట్టు ఇందిరమ్మ ఇళ్లళ్లకు ఇసుక తోలటం జరుగుతే, చాలా కఠినంగా చర్యలు ఉంటాయి,అధికారులను మనసులో పెట్టుకోండి వాహనం నడిపే ముందు గుర్తుంచుకోవాలి, ఒక ప్రాణం పోతే మళ్ళీ రాదు, ఒక ట్రాక్టర్ ఖరాబ్ అయితే మళ్లీ రిపేరింగ్ చేసుకోవచ్చు, బండి కన్నా విలువ ప్రాణం, అదే ప్రాణం పోతే ఏ పని చేయలేం, బండికి ఇన్సూరెన్స్, తప్పనిసరిగా ఉండాల్సిందే, డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తులు ఎవరైనా సరే కొంచెం వేగం తగ్గించుకొని వెళ్తే చాలా బాగుంటుంది, తిరుమలాయపాలెం మండలంలో పర్మిషన్ ఉంటేనే కాదు, నిదానంగా నడిపే వ్యక్తిని గుర్తిస్తాము, మీరు ప్రభుత్వానికి ఏ ఇబ్బంది కలగకుండా, పబ్లిక్ లో ఇబ్బంది చేయకుండా, ఇంద్రమ్మ ఇల్లులకు ఇసుక తవ్వకాలు నిదానంగా జరుపుకోవాలని, అధికారులు ఇసుక ఓనర్లకు తెలియపరిచారు,

## రైతు సంక్షేమానికి సంకేతంగా 'రైతు సంబరాలు'



**- బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ కార్యకర్తల హర్షాతిరేకం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: పినపాక జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న రైతు బంధు పథకం కింద రైతులకు ఎకరాకు రూ.6,000 చొప్పున నిధులు జమ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మంగళవారం బయ్యారం ఎక్స్ రోడ్డు కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "రైతు సంబరాలు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామనాథం నేతృత్వం వహించగా, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంబరాల్లో భాగంగా టపాసులు పేల్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ, "రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొటిగా నెరవేర్చుతోంది. రైతుల జీవితాల్లో వెలుగు నింపే దిశగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకత్వం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం



పాలేరు జూన్ 24 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో రైతు భరోసాపై సంబురాలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబురాలుఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసింది.. అంటే ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే తెలంగాణ మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు,ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, శ్రీమతి సోనియా గాంధీ, లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, అదేవిధంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు మరియు రాష్ట్ర మంత్రి వర్యులు అందరికీ,శాసనసభ సభ్యులకు ,శాసనమండలి సభ్యులకు జిల్లా కాంగ్రెస్ పక్షాన ఖమ్మం జిల్లా రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు మరియు ధన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసి పాలాభిషేకం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,పొట్ల.నాగేశ్వరావు,రాయల.నాగేశ్వరరావు,మేయర్ పూనకొల్లు.నీరజ, ఎ ఎం సి చైర్మన్ హనుమంత రావు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేటర్లు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పబ్లిక్ టాయిలెట్స్ వెంటనే మంజూరు చేయాలి

**-ఎంపీడీవోకి ఆటో యూనియన్ వినతిపత్రం అందజేత**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: కరకగూడెం జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని ప్రయాణికులకు,వాహనదారులకు,ప్రజలకు మూత్ర విసర్జన లేక ఇబ్బందులు పడుతున్నారని,వెంటనేపబ్లిక్ టాయిలెట్స్ మంజూరు చేయాలని కరకగూడెం ఆటో యూనియన్ సభ్యులు యలగొండ శ్రీను అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఆటో యూనియన్ సభ్యులతో కలిసి కరకగూడెం మండల ఎంపీడీవో దేవ వర కుమార్ కి వినతి పత్రం అందజేయటం జరిగింది. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి వెంటనే పబ్లిక్ టాయిలెట్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమరం సాంబశివరావు,గుడ్ల రంజిత్, ఇలియాజ్,కొమరం శ్రీకాంత్, ముత్యాల మధు,సిద్ధి వినయ్,సతీష్, కణితి రాము తదితరులు పాల్లోన్నారు.

## సాయి జ్యోతి గ్రూపు ఆధ్వర్యంలో బీమా ( ఇన్సూరెన్స్ ) చెక్కు అంద చేత



పాలేరు, జూన్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామం నందు రావేళ్ళ రంగయ్య భార్య లక్ష్మి మరణించడంతో సాయి జ్యోతి గ్రూపులో లోన్ బీమా ద్వారా వచ్చినటువంటి ఇన్సూరెన్స్ నిధి రూ. 30,000/- రూపాయల చెక్కును మంగళవారం గువ్వలగూడెం గ్రామంలో నేలకొండపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ చేతుల మీదుగా రావేళ్ళ రంగయ్య కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగూరు మరియమ్మ, సి.సి. సురేఖ, జిల్లపల్లి నాగేశ్వరరావు, వంగూరు వెంకటేశ్వర్లు, వంగూరు రాములు, గ్రూపు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చెక్కులు అందజేత

పాలేరు, జూన్ 24 ( నిజం చెపుతాం న్యూస్ ) పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కూసుమంచి మండలంలో 18 మృతుల కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత.పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ కారణాల రిత్య అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందన ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000/- రూపాయలు అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకబత్తిని రామారావు, ఏఎంసి మార్కెట్ డైరెక్టర్లు కంచర్ల సుదీర్ రెడ్డి, మొక్క ఉపేందర్, కంచర్ల జీవన్ రెడ్డి, లింగారెడ్డి, భీష్మ చారి,



దేగల మాల్సూర్, ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ, ఇంటూరి పుల్లయ్య, కొండా మహిపాల్, బానోత్ నాగేశ్వరరావు, కణతల నాగయ్య, వీరన్న, బానోత్ రవి, బానోత్ బాలాజీ నాయక్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్లలో ఆనందం

ఆలేరు జూన్ 24 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య 118 నియోజకవర్గలలో 3500 ఇందిరమ్మ ఇళ్లులు రాగ ఆలేరు నియోజకవర్గం కి 4000 ఇల్లు ఇచ్చి పేదవాళ్ళ సొంత ఇంటి కళను నెరవేరస్తున్న బీర్ల ఐలయ్యకు ఆలేరు ప్రజల తరుపున మనస్ఫూర్తిగా గా ధన్యవాదములు తెలియజేస్తున పేదలు.ఆలేరు పట్టణం లోని 8వ వార్డ్ లోని భరత్ నగర్ కి చెందిన చిట్టిమిళ్ల కమలమ్మ మరియు పుప్పాల కొమురయ్య తమ సొంత ఇంటికి ముగ్గులు పోయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ.ఏజాస్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు పాము



అనిత,ఏలూరు భానుమతి,భరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# గోదావరి వరద బాధితులకు, స్థలం లేని ఆదివాసీ పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి డి పున్న%శీ%చంద్**
**- ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత**

భద్రాచలం జూన్ 24 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:గోదావరి వరద ముంపు బాధితులకు స్థలం లేని ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ రైతుకూరి సంఘం జిల్లా కార్యదర్శి పున్నంచంద్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా కార్యదర్శి తోలెం మమత డిమాండ్ చేశారు.గోదారి వరద బాధితులకు, ఆదివాసి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బూర్గం పహాడ్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం ప్రగశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తహసీల్దార్ శిరీష కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్పందించిన తహసిల్దార్ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు పున్న%శీ%చంద్, మమత మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం గోదావరి వరద ముప్పు సమస్య వల్ల గ్రామాలు, కాలనీలు నీట మునిగి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నష్టం బూర్గంపాడు మండలంలో అధికంగా ఉంటుందని తెలిపారు. 2002 నుండి గోదావరి వరద బాధితులు, ఇంటి స్థలం లేని ఆదివాసీలు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 500 రోజులు నిరసన కొనసాగించారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరద ముంపు ప్రభావిత ప్రాంతాల పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్యాకేజీ, మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు సేకరించి డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని అన్నారు. ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వేనెంబర్ ప్రభుత్వ



భూమిలో గుడిసెలు వేశారని, వాటిని ఫారెస్ట్ అధికారులు కూల్చి వేయగా బాధితులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు వీరందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు ఈ మూడు సంవత్సరాలుగా అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య ఇంకా పరిష్కరించబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూసిన ముంపు బాధితులకు, ఇంటి స్థలాలు లేని ఆదివాసీ పేదలకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాకాలం గోదావరి వరద ముంపు ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా తక్షణమే ఫారెస్ట్ వారి ఆక్రమణలో ఉన్న 437/1 సర్వే నెంబరు రెవెన్యూ భూమిని బయటికి తీసి ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీసంఘటన) జిల్లా అధ్యక్షురాలు కుంజ సోమక్క, జిల్లా నాయకులు సోంది గోపమ్మ, గంజి కోటమ్మ, శాంతికుమారి, బి వెంకటనరసమ్మ, తెలంగాణ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు కుంజ వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, నాగయ్య, ఊకే సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్ష పతి కాంగ్రెస్ పార్టీ...

**- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్24(నిజం చెపుతాం)రాష్ట్రంలోని రైతులందరికి రైతు భరోసా నిధులు కేవలం 9రోజుల్లోనే 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ...మంగళవారం రోజు భువనగిరి ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పొత్నాక్ ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,తంగేళ్లపల్లి రవి కుమార్,కూర వెంకటేష్,బర్రె జహంగీర్,మంగ ప్రవీణ్, కృష్ణ రెడ్డి,నర్సింహా, బాంబ్ శ్రీను,కొండల్ రెడ్డి, ప్రదీప్,సలాద్దీన్,ఈరపాక



నర్సింహా,ననం కృష్ణ, బిస్కోంట్ల సత్యనారాయణ,వాసు దేవ్,పిట్టల బాలరాజు, అబిద్ అలీ,రమణ, వెంకటేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

సంస్థాన్ నారాయణపురం,జూన్24,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం ద్వారా నిధులు విడుదల చేయడం తో రాష్ట్రవ్యాప్తంగా రైతు సంబరాలలో భాగంగా మండల కేంద్రంలో టపాకులను పేలుస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేశారు.అనంతరం స్వీట్లను పంచారు.రైతులకు పెట్టుబడి సాయం అందించడం పట్ల ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కి,స్థానిక శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరంటోతు శ్రీనివాస్ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి గుత్తఉమా ప్రేమ్చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మాజీ ఎంపీపీ వకులాబోత్ బుజ్జి నాయక్,మండల పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,వీరమల్ల వెంకటేశం గౌడ్,దోనూరు జైపాల్ రెడ్డి,కుక్కల నరసింహ,రాచకొండ



రమేష్,జరుపుల జగన్,చందూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,యాదయ్య,కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య,వడ్డె జగ్గాం,ముత్యాల గాలయ్య,బద్దుల సోమయ్య యాదవ్,కొత్త రాములు,అప్పనగోని వంశీ, కొర్ర నాను,రాజు,ఉదావత్ రాజు,శ్రీను,జక్కుల యాదయ్య,చెక్క నాగభూషణం,పెద్దగోనిగిరి గౌడ్, తదితరులు,పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ శాఖలో నిరుపయోగంగా ఉన్న వస్తువుల వేలం

**- ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేలంపాట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలకు సంబందించి నిరుపయోగంగా ఉన్న వస్తువులను ది.26.06.2025 (గురువారం) నాడు ఉదయం 10 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ వేలంపాటలో కంప్యూటర్ మానిటర్లు, సి పి యు లు, కీబోర్డులు,మౌస్లు, యుపి ఎస్ , ట్యాబ్ లు,యాపిల్ ఐ ప్యాడ్ లు, ఇన్వర్టర్ మరియు ఇన్వర్టర్ బ్యాటరీలు, డ్రాగన్ లైట్లు,టార్చ్ లైట్లు, క్లోత్ టెంట్లు,టేబుళ్లు, కుర్చీలు,బీరువాలతో పాటు ఇతర ఫర్నీచర్ సామాగ్రిని మరియు ఇతర వస్తువులకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి వేలంపాట నందు ఆసక్తి గల వ్యక్తులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో పాటు ఒక జిరాక్స్ కాపీ తీసుకొని ఆర్ఐఎ అడ్మిన్ షేక్ లాల్ బాబు ని (8712682143) సంప్రదించగలరని తెలియజేసారు.

# అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్నివెంటనే ఆపాలి

**- ధర్నా నిర్వహించిన తిలక్ నగర్ వాసులు**

హుజూర్ నగర్ జూన్ 24 నిజం చెప్పుతాం న్యూస్ హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ ఎస్టీ నివసించే గృహాల మధ్యన తిలక్ నగర్ లో మంగళవారం కొల్లపూడి దయాకర్ దగ్గుపాటి బాబురావు అలవాల నరేష్ కొల్లపూడి శ్రీనాథ్ మామిడి వసంత్ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డున ధర్నా నిర్వహించారు హుజూర్ నగర్ పట్టణంలో తిలక్ నగర్ నందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న ఎయిర్టెల్ సెల్ టవర్ ను నిలిపివేయాలని కోరారు.కొత్తగా నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ తో గుండె జబ్బులు వార్డు లోని ప్రజలు చర్మ వ్యాధులు మరియు ఇతర వ్యాధులతో తీవ్ర అనారోగ్యాల బారిన పడతారని అన్నారు. గతంలో జిల్లా అదనపు కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చామని.వాటిని ఏమి పట్టించుకోకుండా రాత్రికి రాత్రి పనులు చేస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ యాజమాన్యంపై పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ కాలనీవాసులు, పెద్ద ఎత్తున వచ్చి బాధితులు జరిగింది కొల్లపూడి



దయాకర్,దగ్గుపాటి బాబురావు, అలవాల నరేష్, కొల్లపూడి చంటి, శ్రీనాథ్ మామిడి వసంత్ కుమార్, అలవాల ఉపేందర్,జగన్ శ్రీకాంత్ రాతికింది వీరబాబు, వినోదు శ్రీకాంత్,ఎంకమ్మ,నరసమ్మ, మమత కర్లమ్మ సుజాత రాణి శవలమ్మ,లింగమ్మ,మరియమ్మ, రిచ్చా, అన్నమ్మ,బెంజి,రత్నమ్మ పద్మమ్మ,ఇశ్రాయేలు, ఇమ్మానియే లుతదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత





చౌటుప్పల్,జూన్24(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన పోలోజు శంకర చారి కుటుంబానికి రాజీవ్ స్మారక ట్రస్ట్ చైర్మన్ ఆర్.మాధవరెడ్డి సహకారంతో15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ఉపాధ్యక్షులు జింద్రు అంజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం,నల్ల నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు ఢిల్లీ శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు,మాజీ ఉ పసర్పంచ్ బండమీది యాదగిరి,కంచర్ల జంగయ్య,నిమ్మల నాగరాజు,పోలోజు బిక్షమాచారి,తాటి అమర్ తదితరులు పాల్గొన్నారు. మరో ఇద్దరికి ఆర్థిక సహాయం అందించిన రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ మండల పరిధిలోని ఎనగంటి తండాకు చెందిన పానుగోతు దూద కుటుంబానికి 10వేల రూపాయలు మరియు ఇదే గ్రామానికి చెందిన కరెంటోతు బిక్ష కుటుంబానికి 10వేల రూపాయల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ నాయక్,గ్రామ అధ్యక్షులు రాజు నాయక్,నీల్ నాయక్,సప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 27న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

**- ఆలయ ఈవో ఎస్. మోహన్ బాబు**

చౌటుప్పల్,జూన్24(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలో నెలకొన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం యొక్క హుండీలు తేదీ 27 జూన్ శుక్రవారం రోజున ఉదయం 10:00 గంటలకు దేవాలయం మండపం నందు లెక్కించుటకు గాను నిర్ణయించారు.కావున ఆసక్తిగల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్.మోహన్ బాబు, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి లు పత్రికా ముఖంగా తెలియజేశారు.

# రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న దైద రవీందర్

నకిరేకల్ జూన్ 24( నిజం చెపుతాం ) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నియామక పత్రం ను శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులమీదుగా అందుకున్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో పాల్గొన్నబోళ్ల వెంకటరెడ్డి ఉ మ్మడి నల్గొండ జిల్లా %ఆజమీ% చైర్మన్గడను శశిధర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులునేతకాని కృష్ణయ్య మాజీ సర్పంచ్,చెరువుగట్టుగార్లపాటి చంద్రశేఖర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుయూసుఫ్,బందారు ఆనంద్,వంటెపాక యాదగిరి,రాజశేఖర్, సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- మత్తు పదార్థాలు,గంజాయి తాగే వారిపై కఠిన చర్యలు**
**- సంస్థాన్ నారాయణపురం మండలం ఎస్ఐ జె. జగన్**




సంస్థాన్ నారాయణపురం,జున్24,(నిజం చెపుతాం):యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సంస్థాన్ నారాయణపురం మండలం ఎస్ఐ జె. జగన్ తెలిపారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ యువత గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని,మత్తు పదార్థాలు,గంజాయి కి దూరంగా ఉండి ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.యువత చదువుపై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు ఎస్ఐ తెలిపారు.గంజాయి మత్తు పదార్థాలు సరఫరా చేసే వారి ఆచూకీ తెలిపిన వారి వివరాలను రహస్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.మత్తు పదార్థాలు,గంజాయి సరఫరా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ జగన్ తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో అనుమతి లేని పాఠశాలలపై ఎడ్యుకేషనల్ చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్వి నాయకులు

చౌటుప్పల్,జూన్24 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని నారాయణ,శ్రీ చైతన్య,అంబిటాస్ స్కూల్లపై స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐపీస్ ఛాంబర్లో సిఎస్ కు బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు చేశారు.చౌటుప్పల్ మునిసిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండానే పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.బహుళ అంతస్తుల భవనాలలో ఏర్పాటు చేశారు. శ్రీ చైతన్య,అంబిటాస్ పాఠశాలలు గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాలలు నడుపుతు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.అదే విధంగా పాఠశాలలకు ఇప్పటి వరకు కనీసం ఓపెనింగ్ పరిమిషన్లు సైతం తీసుకోలేదు.ఇదే విషయంపై ఇప్పటి వరకు పలుమార్లు అధికారులకు పిర్యాదులు సైతం చెయ్యడం జరిగింది. అయినప్పటికీ అధికారులుగాని,ఆయ పాఠశాలల యాజమాన్యాలుగాని కనీసం స్పందించటం లేదు.ఈ పాఠశాలలకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నాకే నడిపించాల్సి ఉన్నప్పటికీ ఆయ యాజమాన్యాలు కాసుల కోసం కకుర్తితో నిబంధనలను



పాటించకుండానే పాఠశాలలను నడుపుతూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు.కావున ఇట్టి విషయాన్ని పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి పైన పేర్కొనబడిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆయ పాఠశాలలను సీజ్ చెయ్యాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్,నాయకులు నోముల సుకుమార్ రెడ్డి తదితరులున్నారు.

## డిండి చేయూత ఆధ్వర్యములో కంపెనీ చిట్టెమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేత

డిండి జూన్ 24, నిజంచెపుతాం : డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 18 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటం జరిగింది అందులో భాగంగా నేడు కంపెనీ చిట్టెమ్మ మరణించటం తో 10000 /– రూపాయలు వారి కుటుంబ



సభ్యులకి ఆర్థిక సహాయం అందించడం జరిగింది సభ్యులు పున్న దినేష్ బాదమోని శ్రీనివాస్ గౌడ్ఎ టి కృష్ణ, జబ్బు శ్రీశైలం గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యుమ్,కొంపల్లి వేణుగోపాల్,కొత్ర మధు, ఎం డి గౌస్ కటికర్ల లింగమయ్య మునగపాటి శ్రీను చింతపల్లి నరేష్ బికుమాండ్ల రంగయ్య నూకం అంజనేయులు బోల్లే శైలెష్ పులిగిల్ల శ్రీపతి రావురమేష్ గోల్డ్ మాడిసెట్టి సత్యం పాల్గొనడము జరిగింది

## చీర్లవంచ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీ పంపిణీ

**-. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్**

వేములవాడ,జూన్ 24,(నిజం చెబుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమిక పాఠశాల చీరలవంచ, లలో ఐదవ తరగతి ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ తన సొంత ఖర్చులతో ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ అర్బన్ ఎంఈఓ గారు బన్నాజ్ గారు మాట్లాడుతూ గ్రామర్ బుక్కులు డిక్షనరీలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని ఉద్బోధించారు ప్రపంచము లో మనం ముందుకు వెళ్లాలంటే ఇంగ్లీష్ భాష అవసరం కాబట్టి విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇంగ్లీష్ ను సక్రమంగా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం గారు సబ్ అధ్యక్షత



వహించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు, మాజీ సర్పంచ్ రంగు రాములు మాజీ ఎంపీటీసీ వనపర్తి దేవరాజ్ ఆర్ అండ్ ఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అవధూత మహేందర్ ఉపాధ్యాయులు పి.టి శ్రీనివాస్ వినయ్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 24 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రం కమాన్ చౌరస్తాలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో....ఒక మొక్కల పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా 550 మొక్కలను కమాన్ చౌరస్తాలో మహిళలను ఆహ్వానించి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్క మహిళ కూడా తమ ఇంటి ముందు వారి అమ్మకు ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటి ఆ మొక్క పెరిగి



పెద్దయ్యే వరకు మన ఇంట్లో చిన్న పిల్లలను సంరక్షించిన మాదిరిగానే సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. అలివేలమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ పాల్గొన్నారు.

## ప్రైవేటు కు దీటుగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యా బోధన

**- జోరుగా కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ**
**-విద్యార్థులకు ఉచిత పుస్తకాలు,స్కాలర్షిప్ మరియు ఎంసెట్ , జేఈఈ కోచింగ్**
**-విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకే మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించండి**
**- అనుభవజ్ఞులైన అధ్యాపకులచె అత్యాధునికమైన రీతిలో విద్యా బోధన**

వేములవాడ,జూన్ 24,(నిజం చెపుతాం)వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కొరకే అధ్యాపకులు ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది.ప్రభుత్వ ఆదేశాల మేరకు అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు ఇస్తూ విద్యార్థులకు స్కాలర్షిప్ మరియు ఎంసెట్ జేఈఈ ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వేములవాడ పట్టణ ప్రజల విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి కూడా మంచి స్పందన లభించడంతోపాటు మా ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించడానికి పూర్తిస్థాయిలో



ప్రేరణ కల్పిస్తున్నారు. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ శర్మ మాట్లాడుతూ మా కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యాధునికమైన రీతిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడానికి మా ఆధ్యాపకులు సిద్ధంగా ఉన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఎంసెట్, జేఈఈ కోచింగ్ కూడా పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కాబట్టి మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై మా కళాశాలలో అడ్మిషన్లు చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు

## చందుర్తి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు

చందుర్తి జూన్ 24(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోరైతు భరోసా సంబరాలు.... రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరో రూపాయలు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు అందించడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వం ఎకరాకు 10 వేల చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12 వేలు ఇవ్వడం జరిగింది కావున పి.సి.సి పిలుపు మేరకు సంబరాలు జరుపుకోవడం జరిగింది.



## యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**
**- విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిఘా ఉంచాలి**
**-డ్రగ్ అవేర్నెస్ వీక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచనలు**

వేములవాడ జూన్ 24,(నిజం చెపుతాం)"నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలురు), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలురు)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు




వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.

## మాదక ద్రవ్యాలా దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలు

**- సంబందించిన నినాదాలు వ్రాత పరీక్ష నిర్వహణ**
**- విద్యార్థుల చే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం**
**- వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య**

**వేములవాడ,జూన్ 24,(నిజం చెపుతాం)మాదక ద్రవ్యాలా దుర్వినియోగం** అక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని చెక్కపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే డ్రగ్స్ కి సంబందించిన స్లోగన్స్ (నినాదాలు ) వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది అలాగే వారికిచే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం చేయించటం



జరిగింది ఈ సందర్భంగా ఎస్ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థు లకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లేట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు

చందుర్తి జూన్ 24(నిజం న్యూస్): మంగళ వారం రోజున మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో, సి ఐ తో కలిసి నినాదాల రచన పోటీలు మరియు క్లాప్ వ్యాయామాలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం



చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు 'ఆయామ్ ఆంటీ డ్రగ్ సోల్జర్' అనే పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేసి అందరూ ఆయామ్ ఆంటీ డ్రగ్ సోల్జర్ గా నమోదు చేసుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సి.ఐ, ఎస్ ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# నూతన గృహ ప్రవేశానికి హాజరై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 24 (నిజం చెపుతాం) గోపాల్ పెట్ మండలం, బుద్ధారం గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ఎం.డి.గౌస్ ఆహ్వానం మేరకు గత 5 రోజుల క్రితం జరిగిన వారి నూతన గృహ ప్రవేశానికి నేడు వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట చంద్ర శేఖర్,రాములు,బిళ్ళకంటి రాజు,యస్.శ్రావణ్,కుమార్,ఆర్.వెంకటయ్య,కృష్ణా రావు,లచ్చ గౌడ్, శేఖర్ గౌడ్, సిద్ది రాములు,కుర్మయ్య, లక్ష్మయ్య, పుల్యా నాయక్, రాందాస్, నాను నాయక్, రాచాల శ్రీను,తోళ్ళ రవి,ఓంకార్, కృష్ణయ్య, సోడె వెంకటయ్య, గోపాల్ నాయక్, అమరనాథ్, విజయ్ గౌడ్, మల్లెల రాజు, నాగరాజు, వెంకటస్వామి, అనిల్, మద్దిలేటి, లక్ష్మణా చారి, మాసయ్య, గోపాల్, రవి, బాలు, రాజు, రాజేందర్, హన్మ్య, పుల్సింగ్, శాంతయ్య తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థుల సంక్షేమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చేయూత...

**- యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల విరాళం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 24 : -ప్రతిభ కలిగి, ఆర్థిక సదుపాయం లేక పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కూడదనే లక్ష్యంతో వారికి అండగా ఉండి, అన్ని విధాల ప్రోత్సహించేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ముందుకు వచ్చి తనవంతు సహాయం అందజేశారు.. వివరాల్లోకెళ్తే ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ అనే సంస్థ ప్రతి యేటా దాత సహకారంతో పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లు అందజేయడంతో పాటు, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందజేస్తుంది. పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా గత ఏడాదిగా ప్రతిభ కలిగిన విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు సహాయం చేస్తున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను గత వారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, పేద విద్యార్థులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అప్పటికప్పుడు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ కు రూ.5 లక్షల సహాయాన్ని ప్రకటించాగా, మంగళవారం యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులకు రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదేళ్లుగా సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా తన సహకారం కొనసాగుతుందని తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు సహకారం అందజేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు యంగ్ ఇండియన్స్ ట్రస్ట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాగడమూడి సత్యనారాయణ (రాజు),బాథం ఆనంద కుమార్,రాగాల ఉమామహేశ్వరరావు,కోన వెంకట్, కొండలరావు, వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ డే రన్ : ఉప్పాడ కొత్తపల్లి లో



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్ )జూన్ 24 అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా కాకినాడ జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ ను ఉప్పాడ కొత్తపల్లి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పాడ కొత్తపల్లి మండలం ఎంఈఓ పైడిరాజు, ఉప్పాడ కొత్తపల్లి బాలురు మరియు బాలికల పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు సికోటి బుజ్జి, వనమాడి తాతబ్బాయి, ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అన్నపూర్ణ, శాస్త్రి ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి రవి రాజు వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్ రాజు, బి పవన్ కుమార్ , బి పద్మశ్రీ, ఉప్పాడ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుకు 8059 దరఖాస్తులు..

**- క్షయ వ్యాధిని పారద్రోలెందుకు కట్టుదిట్టమైన చర్యలు**
**- ఈ సంవత్సరం వనమహోత్సవం సందర్భంగా 21 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 24 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్లు, ఎరువుల నిల్వలు, ఆయిల్ పామ్ సాగు, భూ భారతి, సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వివరిస్తూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడమే కాకుండా నోటీస్ లు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదే విధంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రజలను గుర్తించి వారికి తేమడ పరీక్షలు నిర్వహించడం, మొబైల్ ఎక్సరే మిషన్ కొని ఎక్సరే లు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 567 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్యం, మందులు ఇవ్వడమే కాకుండా వారికి అంత్యోదయ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆర్.బి.ఎస్.కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.పి.టి పరీక్షలు సైతం చేయిస్తున్నట్లు తెలియజేశారు. వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరము వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు.సైట్ గుర్తింపు,గుంతలు తవ్వించే కార్యక్రమం నడుస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, తరచుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏదుల గ్రామ యువకులకు 10 లక్షల ప్రమాద బీమా..

**- గ్రామ యువకులకు అండగా పందెం**
**- ప్రజాసేవ చేయడం ఆనందంగా ఉంది**
**- కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ నరేష్,ఎమ్మార్వో మల్లికార్జున్**
**-కమిట్మెంట్ ఉన్న లీడర్ పందెం సుఖేందర్ రెడ్డి**
**-కల్మషం లేని నాయకుడు పందెం**
**-పందెం సుఖేందర్ రెడ్డి ఏదుల మండలం కాంగ్రెస్ నాయకులు**





ఏదుల మండలం రిపోర్టర్ జూన్ 24 నిజం చెపుతాం నేడు ఏదుల గ్రామ పరిధిలో పందెం సుఖేందర్ రెడ్డి ఒక మంచి ఆలోచనతో యువకులకు మేలు కలగాలని అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి అండగా ఉంటుందని ఆలోచించి నేడు గ్రామంలో యువకులందరినీ పిలిపించి పది లక్షల ఇన్సూరెన్స్ పాలసీ చేయించడం జరిగింది. పోస్ట్ ఆఫీస్ వనపర్తి డివిజన్ ఎస్పిఓ ఎస్ భూమన్న, ఐపి గోపీనాథ్ ఆదేశానుసారం, ఐపిపి బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ పర్యవేక్షణలో 141 మంది యువకులు ప్రమాద బీమా చేయించుకున్నారు.ఏదుల గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని పాలసీ చేయించుకున్నారు. పందెం సుఖేందర్ రెడ్డి మానవతా దృక్పథంతో ఏదైనా ప్రమాదం జరుగుతే వాళ్ల కుటుంబానికి న్యాయం జరుగుతుందనే ఒక మంచి ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకొని స్వచ్ఛందంగా తన సొంత ఖర్చులతో నేడు అందరికీ యువకులకు పాలసీ చేయించడం జరిగింది. గ్రామ యువకులు, తల్లిదండ్రులు, మేధావులు,గ్రామ నాయకులు,ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు ఇంత గొప్ప కార్యక్రమం చేస్తున్నందుకు పందెం సుఖేందర్ రెడ్డికి అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో 141 మంది యువకులు పాలసీలు చేసుకున్నారు. అదేవిధంగా మండల అధికారులు ఎమ్మార్వో, పోలీస్ అధికారులు గోపాల్పేట్ ఎస్సై నరేష్, గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

# భూములను ఇంటర్నల్ పాలసీ గైడ్ లైన్స్ (ఐజిపి) 2024 పై సమీక్ష సమావేశం

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.**



కాకినాడ, జూన్ 24 (నిజం ప్రతినిధి):జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సాల్ట్ డిపార్ట్ మెంట్ కు చెందిన 1245.28 ఎకరాల భూములను ఇంటర్నల్ పాలసీ గైడ్ లైన్స్ (ఐజిపి) 2024 ప్రకారం రాష్ట్ర మారిటైం బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయం కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వాణిజ్యం, పరిశ్రమల శాఖ జారీ చేసిన ఐజిపి-2024 విధానం ప్రకారం కాకినాడ జిల్లాలో కాకినాడ, కరప, తాళ్లరేవు మండలాల పరిధిలో ఉన్న 1245.28 ఎకరాలు సాల్ట్ డిపార్టుమెంట్ భూములను రాష్ట్ర మారిటైె బోర్డుకు బదిలీ చేసేందుకు ధర నిర్ణయించాల్సిందిగా డిప్యూటీ సాల్ట్ కమీషనర్, చైన్నై కోరారని, ఈ భూముల విలువను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ నిర్ణయిస్తుందన్నారు. ఈ భూములు గురజనాపల్లి, చొల్లంగి గ్రామాల్లో 626.37 ఎకరాలు, పెనుగుదురు గ్రామంలో 501.26 ఎకరాలు, కాకినాడ పట్టనం లోని జగన్నాధపురం, సాల్ట్ సూపరింటెండెంట్ ఆఫీసు ప్రాంగణం లలో 117.65 ఎకరాలు వెరసి 1245.28 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయన్నారు. ఆయా గ్రామాలు, కాకినాడ టౌన్ పరిధిలో ఉన్న సాల్ట్ భూములను సంబంధిత తాహాశిల్దారులు, సబ్ రిజిస్ట్రార్లు పరిశీలన చేసి వాటి స్థితి, వాటికి మదింపు చేసిన విలువలతో నివేదిక కమిటికీ అందజేయాలని జెసి ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ జె.వెంకట్రావు, కాకినాడ ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, జడ్పి, పంచాయితీరాజ్, కుడా, రిజిస్ట్రేషన్ అధికారులు, కరప, తాళ్లరేవు, కాకినాడ అర్బన్ తహాశిల్దారులు పాల్గొన్నారు.



# కాకినాడ సెజ్ కార్యకలాపాలు ముమ్మరం చేయాలి...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 24:- కాకినాడ సెజ్ లో గల లైఫియస్ కంపెనీ(అరబిందో) , ప్రొడక్షన్ ప్రారంభించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, రాక్స్ చైర్మన్ ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు.స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా దాదాపుగా నాలుగు నెలలుగా, పరిశ్రమలు నడవడం లేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే 2500 కుటుంబాలు పైనే రోడ్డున పడే అవకాశం వుంది కాబట్టి, ప్రభుత్వం తక్షణమే స్పందించి,తిరిగి ఉత్పత్తి ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కంపెనీలపై కొన్ని వేల కుటుంబాలు బ్రతుకుతున్నాయన్నారు.వీరి భద్రత కొరకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, అలాగే ప్లాంట్ తిరిగి పునరుత్పత్తి ప్రారంభించే వరకు, ఉద్యోగుల జీతభత్యాల విషయంలో, ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెన్సిలిన్- జి అనే యాంటీబయోటిక్ ను పెన్సిలియం క్రైసోజినం అనే ఫంగస్ను ఉపయోగించి ఫెర్మెంటేషన్ ద్వారా ఇక్కడ ఈ యాంటీబయోటిక్ ను ఉత్పత్తి చేస్తున్నారు, అందువల్ల ఇది పూర్తిగా కెమికల్ ఫ్యాక్టరీ కాదు, ఒకరకంగా చెప్పాలంటే ఇక్కడ ఉత్పత్తి అయ్యే పెన్సిలిన్- జి రకరకాల యాంటీబయోటిక్స్ కు రా మెటీరియల్ గా చెప్పవచ్చు, దీని నుంచే మనం ఉపయోగించేప్రధానమైన యాంటీబయోటిక్స్ అన్ని తయారుచేస్తారు, ప్రపంచంలోనే ఈ పెన్సిలిన్ జి ఉత్పత్తి చేసే ప్రధాన దేశం చైనా, మనం చైనాపై ఆధారపడకుండా ఉండేందుకుగాను ఈ కంపెనీని దాదాపుగా 2,400 కోట్ల వ్యయంతో ఈ కంపెనీని




ప్రెస్టేజియస్ గా ఇక్కడ స్థాపించారన్నారు.ఈ కంపెనీ ఆధారంగా 15 వేల టన్నుల పెన్సిలిన్ జి,1.8 లక్షల టన్నుల గ్లూకోజ్, 6 ఏమైనో పెన్సిల్లానిక్ యాసిడ్3,600 టన్స్ సంవత్సరానికి ఉత్పత్తి చేసే విధంగా ఈ పరిశ్రమను నిర్మించడం జరిగింది, ఈ పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిదీ అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నం వెంకటేశ్వరరావు, కొప్పుల ప్రేమ్ బాబు,బొల్లం ప్రసాదరావు, బల్ల సత్యనారాయణ బళ్లా సత్యనారాయణ, సలాది బాబులు దారా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 18 కబాడీ పోటీలకు ఉప్పాడ యువకుడు ఎంపిక




పిఠాపురం కాంసెన్సీయు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జూన్ 24జాతీయస్థాయి అండర్ 18 కబాడీ పోటీలకు ఎంపికైన ఉప్పాడక చెందిన పల్లేటి లక్ష్మీనారాయణ వివరాల్లోకి వెళితే ఉప్పాడ గ్రామంలో కొత్తపేటకు చెందిన లక్ష్మీనారాయణ యువకుడు 10వ తరగతి వరకు ఉప్పాడ కొత్తపల్లి హై స్కూల్ నందు చదువుకున్నాడు పై చదువుల కోసం కాకినాడలో ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు చిన్న వయసు నుంచి గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి ఇలా ఎన్నో విభాగంలో ఆడి మంచి విజయాలు సాధించి ఎన్నో పథకాలు తెచ్చిపెట్టాడు అని తోటి స్నేహితుడు తెలిపరిచారు ఇంతటి ఘనత సాధించడం గ్రామంలో నాయకులు విద్యార్థులు పెద్దలు ఎంతో హర్ష వ్యక్తం చేస్తున్నారు ఇలాంటివి మరెన్నో సాధించాలని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదిగి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు హర్షం వ్యక్తం చేశారు

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..





రామగుండం జూన్ 24, నిజం న్యూస్38 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,మాజీ ఫ్లోర్ లీడర్ మహాకాళి స్వామి,రామాలయం చైర్మన్ గట్ల రమేష్, మరియు టౌన్ ప్రెసిడెంట్ తిప్పారపు శ్రీనివాస్,డివిజన్ ఇంచార్జ్ మేకల పోశం 38 వ డివిజన్ లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పై డివిజన్ లో పర్యటించడం జరిగింది.డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రోడ్లు మరియు ప్రతి గల్లీలో తిరుగుతూ..చేయాల్సిన అభివృద్ధి పనులను పర్యవేక్షించి 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం అని, డివిజన్ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో..డివిజన్ అధ్యక్షులు ఓర్సు అనిల్,మదరావేనా లక్ష్మణ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ , చంద్రమౌళి,సంపత్ , మహిళా నాయకురాలు స్వప్న,తిరుమల,పద్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడీ జన్మదిన వేడుకలు



**- ఘనంగా నిర్వహించిన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్**
**- బీసీల కుల గణన కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ నిరాహార దీక్ష చేసిన ఘనుడు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 24: బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఘనంగా భూపాలపల్లి జిల్లా కేంద్ర లో వేడుకలు నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర లో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జక్కన్న సంజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనునిత్యం బీసీల హక్కుల కోసం పోరాడుతున్న యోధుడు అని అభివర్ణించాడు, బీసీల కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ బీసీల కులగణన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమర నిరాహార దీక్ష చేసి చావు చివరి అంచుల వరకు వెళ్లి కుల గణన సాధించిన వీరుడని , ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలకు కోసం మేమెంతో మాకు అంత సాధించాలనే అనే ఉద్దేశంతో బీసీలను చైతన్య పరుచుతూ గ్రామ గ్రామాన చైతన్యపరచాలని కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మస్థలమైన వంకాడి నుండి అలంపూర్ వరకు రథయాత్ర నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బండి రమేష్ , కృష్ణ , నేరెళ్ల కుమార్, కాటిపెల్లి సతీష్ , ఉమర్ ఆలీ, శ్రీను , రామకృష్ణ , అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**





కాకినాడ, జూన్ 24 (నిజం ప్రతినిధి): 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద జిల్లాలోని వివిధ ప్రాధాన్యతా రంగాలకు 26,409 కోట్లు బ్యాంకు రుణాలు కల్పన లక్ష్యం నిర్ధేశించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కన్సల్టేటీవ్ కమిటీ, జిల్లా స్థాయి రుణాల లక్ష్య సాధన ప్రగతి సమీక్ష కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో తొలుత కడపటి సమావేశంలో కమిటీలు చర్చించి సూచించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించి, అనంతరం 2025-26 సంవత్సర తొలి త్రైమాసంలో సాధించిన ప్రగతిపై చర్చించారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరలో జిల్లాలోని వివిధ రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ ఆర్థిక రంగాల వారిగా నిర్ధేశించుకున్న వార్షిక రుణ లక్ష్యాలను మించి రుణాలు కల్పించినందుకు బ్యాంకర్లకు అభినందనలు తెలిపారు. 2024-25 సంవత్సరంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు 11,460 కోట్లు రుణాలు కల్పించే లక్ష్యానికి గాను, 13,770 కోట్లు రుణాలు కల్పించి 120.15 శాతం లక్ష్యాలను సాధించడం ముదావహమన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ, ఇతర ప్రాధాన్యతా రంగాలకు 16370 కోట్లు రుణాలు అందించే లక్ష్యాన్ని మించి 18948 కోట్లు రుణాల కల్పన ద్వారా 115.74 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలకు రుణాలు విరివిగా రుణాలు కల్పించి ఆర్థిక ప్రగతిలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు సహకరించాలని కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. అలాగే పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర పభుత్వాల అత్యంత ప్రాధాన్యతగా చేపట్టిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ల ఏర్పాటులో లబ్దిదారులకు రుణాల కల్పనలో బ్యాంకర్లు మరింత చొరవగా ముందుకు రావాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకూ ఈ ప్లాంట్ల ఏర్పాటుకు 2,262 ధరఖాస్తులు అందగా, 1,024 ప్లాంట్లకు బ్యాంకులు 20 కోట్ల 36 లక్షల మేరకు రుణాలు కల్పించాయన్నారు. సోలార్ యూనిట్లకు రుణాల కల్పన ప్రగతిని ప్రతీ వారం సమీక్షిస్తామని, తిరస్కరించే ధరఖాస్తులేవైనా ఉంటే అందుకు సవివరమైన కారణాలు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 10500 మంది మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డు జారీచేయగా, 8 వేల మంది రైతులు పంట రుణాల కొరకు బ్యాంకులకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వీరందరికీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పూర్తి పరిమితి మేరకు రుణాలు కల్పించాలని బ్యాంకులను కలెక్టర్ కోరారు. అలాగే వ్యవసాయ డ్రోన్ల ప్రోత్సహిస్తూ వాటికి కూడా విరివిగా రుణాలు అందించాలన్నారు. స్వయం సహాయ బృందాలకు నిర్ధేశించిన లక్ష్యాలను మించి బ్యాంకు రుణాలు కల్పించాలని, వాటితో పాటు విద్య, హౌసింగ్ రుణాల స్థాయిని మరింత పెంచాలని కోరారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాల కల్పించి పశు పోషణ, మత్స్య రంగాలను ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఫైనాన్షిల్ సర్వీసెస్ శాఖ సూచనల కనుగుణంగా జూలై 1వ తేదీ నుండి 3 నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పియం జన్ ధన్ యోజన, పియం జీవన జ్యోతి, పియం సురక్ష యోజనలు, అటల్ పెన్షన్ యోజన తదితర ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందేలా ప్రత్యేక కాంపేయిన్ బ్యాంకర్లు నిర్వహించాలని కోరుతూ, ఇందుకు అవసరమైన సహకారాన్ని జిల్లా, మండల అధికారులు అందిస్తారని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్, ఆర్థిక అంశాలపై అవగాహనకు ఫైనాన్షియల్ లిట్రసీ కార్యక్రమాలను అన్ని బ్యాంకులు తప్పక నిర్వహించాలని, అర్హులైన వారందరూ పియంఈజిపి, స్టాండ్ అప్ ఇండియా, ముద్రా యోజనా, పియం ఎఫ్ఎంఈ, పియం స్వానిధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని కోరారు. మంగళవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహణ్ సగిలి 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు నిర్ధేశించిన వార్షిక రుణ ప్రణాళిక డాక్యుమెంటును ఆవిష్కరించారు. ఈ ప్రణాళికలో జిల్లాలోని వివిధ రంగాలకు ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం 26,409 కోట్లు రూపాయలు రుణాలు కల్పించాలని లక్ష్యం నిర్ధేశించి, ఆయా రంగాల వారిగా రుణ లక్ష్యాలు ఈ విధంగా పొందుపరిచారు,వ్యవసాయ రంగానికి పంటరుణాలు 7,535 కోట్లు (ఖరీఫ్-4446, రబీ-3089), టర్మ్ లోన్లు 4076 కోట్లు, అగ్రి ఇన్ఫ్రా, యాన్సిలరీ రుణాలు 2,131 కోట్లు, వెరసి మొత్తం 13,733 కోట్లు వార్షిక లక్ష్యం నిర్ధేశించారు.ఎంఎస్ఎంఈ రంగానికి 6,513 కోట్లు, విద్యా రుణాలు 86 కోట్లు, హౌసింగ్ రుణాలు 377 కోట్లు, ఇతర ప్రియారిటీ సెక్టార్లకు 271 కోట్లు, నాన్ ప్రియారిటీ సెక్టార్లకు 5,429 కోట్లు రుణాలు కల్పించేందుకు లక్ష్యం చేపట్టారు.ఈ సమావేశంలో ఎమెల్సీ కర్రి పద్మశ్రీ, కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిప్యూటీ రీజనల్ హెడ్ వి.కృష్ణమాచారి, ఎల్.డి.యం. సిహెచ్.ఎస్.వి.ప్రసాద్, రిజర్వుబ్యాంకు ఎల్డిఓ ఎ.రామకృష్ణ, నాబార్డు ఏజియం వై.సోమునాయుడు, డిఆర్డిఏ పిడి జి.శ్రీనివాసరావు, మెప్మా పిడి బి.ప్రియంవద, వ్యవసాయశాఖ జెడి ఎన్. విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ కు సంబంధించి అధికారులకు శాఖల వారీగా సూచనలు

కాకినాడ, జూన్ 24 (నిజం ప్రతినిధి): స్వర్ణాంధ్ర విజన్ ప్లానకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సూచికలుకు అనుగుణంగా శాఖల వారీగా అధికారులు జిల్లా కార్యచరణ అమలు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్వర్ణాంధ్ర కీ పారామీటర్స్ పై, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ , వికలాంగులు వయోవృద్ధుల శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ శాఖల వారీగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సూచికలకు అనుగుణంగా తీసుకుంటున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్రా విజన్ ప్లాన్ తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, టీం సభ్యులు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళికను అమలు చేయాలన్నారు. వివిధ శాఖల వారిగా నియోజకవర్గ, మండల స్థాయిలలో పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులను పూర్తిగా అధ్యయనం చేసి, రానున్న సంవత్సరంలో ఏ సెక్టర్లో అభివృద్ధి, వృద్ధిరేటు ఎలా ఉంటుందో అనే అంశంపై జిల్లా అధికారులు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ అమలు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి తగిన విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ నరసింహ నాయక్ , పాడా పిడి చైత్ర వర్షిని, సీ పీ వో పీ.త్రినాథ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ, డి సి హెచ్ ఎస్ , ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్, పిడి ఐసిడిఎస్ , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏ డి , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడీ జన్మదిన వేడుకలు

**- ఘనంగా నిర్వహించిన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్**
**- బీసీల కుల గణన కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ నిరాహార దీక్ష చేసిన ఘనుడు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 24: బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఘనంగా భూపాలపల్లి జిల్లా కేంద్ర లో వేడుకలు నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర లో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జక్కన్న సంజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనునిత్యం బీసీల హక్కుల కోసం పోరాడుతున్న యోధుడు అని అభివర్ణించాడు, బీసీల కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ బీసీల కులగణన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమర నిరాహార దీక్ష చేసి చావు చివరి అంచుల వరకు వెళ్లి కుల గణన సాధించిన వీరుడని , ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలకు కోసం మేమెంతో మాకు అంత సాధించాలనే అనే ఉద్దేశంతో బీసీలను చైతన్య పరుచుతూ గ్రామ గ్రామాన చైతన్యపరచాలని కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మస్థలమైన వంకాడి నుండి అలంపూర్ వరకు రథయాత్ర నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బండి రమేష్ , కృష్ణ , నేరెళ్ల కుమార్, కాటిపెల్లి సతీష్ , ఉమర్ ఆలీ, శ్రీను , రామకృష్ణ , అనిల్, తదితరులు పాల్గొన్నారు.




# అతి తక్కువ సమయంలోనే..విద్యుత్ సమస్యను తీర్చిన విద్యుత్ అధికారులు..





రామగుండం జూన్ 24, (నిజం న్యూస్) అర్ధరాత్రి సమయంలో కూడా..స్పందించిన విద్యుత్ అధికారులు14 వ డివిజన్ ప్రాంతంలో రోజూ సుమారు..15 సార్లు తీవ్రంగా కరెంటు కోతలు కోస్తూ,ఇబ్బంది కలిగిస్తున్న కరెంటు సమస్యలపై లక్ష్మి పురం ఎల్కలపల్లి గేట్ మరియు జిపి సంబంధించిన,ప్రభుత్వ స్కూల్, హాస్పటల్ వెనకాల ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఉన్న కరెంటు సమస్యపై,నిన్న రాత్రి పొలసాని శ్రీనివాస్ ఇచ్చిన సమాచారంతో..కరెంటు సిబ్బందితో,ఈ యొక్క కరెంటు ప్రాబ్లమ్ సాల్వ్ చేయడం జరిగింది.రాత్రి రెండు గంటల వరకు ఆ సమయంలో వారితో పోలసాని శ్రీనివాస్,ఆటో మదనయ్య,కందుల సతీష్,ముత్యాల ప్రసాద్ వారికి సహకారం అందించారు. అదేవిధంగా..కరెంటు సమస్యపై విద్యుత్ ఉన్నతాధికారులకు ఫోన్ చేయడం జరిగింది.వారు కూడా ఈ సమస్యపై స్పందిస్తూ,దీనిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని చెప్తూ..వెంటనే పరిష్కారం చేసే దిశగా ప్రయత్నిస్తామని తెలియజేశారు.సమస్యపై వెంటనే స్పందిస్తూ..శ్రమిస్తున్న కరెంటు లైన్ మెన్ వెంకటేష్,వారి సిబ్బందికి మరియు అర్ధరాత్రి రెండు గంటల వరకు ఉన్న డాన్ శీను,ఆటో మదనయ్య, ముత్యాల ప్రసాద్,కి ఈ ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# ఆర్థిక ఇబ్బందుల్లో 1962 సిబ్బంది నెలల తరబడి జీతాలు రాక.



ఏటూరునాగారం(ములుగు) జూన్23 నిజం చెపుతాం న్యూస్ ములుగు బ్యూరో: చేసిన కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయేకుటుంబాలు,అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది,తీరనిదిమాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకురాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

# నర్సంపేట శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు కు అశ్వరావుపేట కమిషనర్ గా పదోన్నతి...

నర్సంపేట జూన్ 24(నిజం చెపుతాం న్యూస్ ):నర్సంపేట మున్సిపల్ షానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బానోత్ నాగరాజు గత ఆరు సంవత్సరాలనుండి నర్సంపేట ప్రాంత ప్రజలతో మమేకమై ఏ విధమైన పనిని నొప్పించకుంట మున్సిపాలిటీలో ఎటువంటి సమస్య ఉన్న తన సమస్య గా భావించి ఏ సమస్య ఉన్న క్షణం లోనే తీర్చేటువంటి శానిటేషన్ ఇన్స్పెక్టర్ అయినా నాగరాజు ఈ రోజు అశ్వరావుపేట మున్సిపాల్ కమిషనర్ గా పదోన్నతి పొందడం గర్వ కారణం అలాంటి వ్యక్తిత్వం ఉన్నటువంటి వ్యక్తిని కోల్పోతున్న%శీ%దుకు నర్సంపేట ప్రాంత ప్రజలు మరియు ఇతర సిబ్బంది కి తీరని లోటని భావిస్తున్నారు. వారు చేసిన సేవలు అంత ఇంత కాదని కొనియాడారు.అందుకు నాగరాజు మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు మరియు నా సిబ్బంది, నా తోటి మిత్రులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని నర్సంపేట మున్సిపాలిటీ లో మొట్టమొదటి సారిగా నర్సంపేట శానిటేష ఇన్స్పెక్టర్ గా రావడం నాకు ఈ ప్రాంత ప్రజలతో కలిసి పోవడం నా యొక్క అదృష్టం గా భావించి నర్సంపేట ప్రాంత ప్రజలు సల్లగా ఉండాలని అమ్మ వారు గుంజేడు ముసలమ్మా కు దర్శించుకున్నారు.



# సిపిఐ నగర కార్యదర్శిగా కనకరాజ్...






రామగుండం జూన్ 24, (నిజం న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)రామగుండం నగర కార్యదర్శిగా కామ్రేడ్ కే.కనకరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక భాస్కరరావు భవన్లో.. ఏర్పాటుచేసిన నగర కౌన్సిల్ సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం కామ్రేడ్ కె కనకరాజ్ నగర కార్యదర్శి గా ఎన్నికైనట్లు ప్రకటించారుకామ్రేడ్ కనకరాజ్ సిపిఐ లో మొదటి నుండి కూడా సిపిఐ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ..పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. 1982లో బాల సంఘంలో చేరారు. అనంతరం 1985నుండి ప్రజా నాట్యమండలి కళాకారునిగా గుర్తింపు పొందారు.ఆ తర్వాత 1986 నుండి 89 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కౌన్సిల్ సభ్యునిగా,గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తూ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. గోదావరిఖని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టాలని అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా కళాశాలలో సైన్స్ గ్రూపును ప్రవేశపెట్టారు.అదేవిధంగా అశోక్ నగర్ లోని గర్ల్స్ హై స్కూల్లో అదనపు తరగతి గదులు నిర్మించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేయగా ప్రభుత్వం దిగివచ్చి 9 గదుల నిర్మాణం చేపట్టింది.ఇది ఏఐఎస్ఎఫ్ సాధించిన ఫలితం.అలాగే 1992లో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా,ఎన్నికై 2001వరకు కొనసాగారు.ఆ సమయంలో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పలుమార్లు అరెస్టు కూడా కావడం జరిగింది.ఆ తర్వాత 2001నుండి 2004 వరకు,సిపిఐ జవహర్ నగర్ శాఖ కార్యదర్శిగా పనిచేశారు.ఆ తర్వాత 2004లో ..సిపిఐ రామగుండం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు.అలాగే 2011 నుండి,2015 వరకు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యునిగా కొనసాగారు.ఆ తర్వాత 2015 లో 2021లో మరియు 2022లో నగర కార్యదర్శిగా,ఎన్నికై ఇప్పటివరకు కొనసాగారు.ప్రస్తుతం నగర కార్యదర్శిగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నర్సంపేట డివిజన్ లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి

**- ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 24(నిజం న్యూస్)మంగళవారం రోజున వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ గారికి వారి కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డం నాగార్జునలి మాట్లాడుతూ... నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే , అనధికారికంగా 09 ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హై స్కూల్ , విజ్డమ్ హై స్కూల్, మదర్స్ లాండ్ హై స్కూల్ , కేఎస్ఆర్ శ్రీఅభ్యాస్ హై స్కూల్, ఎస్.పి.ఎస్ హై స్కూల్ తదితరుల స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారనిలి వారు ఆరోపించారు , నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు , నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై డి ఈ ఓ గారు సమగ్ర విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, విద్య శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు . కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డి .ఎస్. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి , ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు, జావాజి శ్రిజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండల దళిత జర్నలిస్ట్ అధ్యక్షులుగా వెంకటేష్



గూడూరు ప్రతినిధి జూన్ 24 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో మంగళవారం దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక మహబూబాద్ జిల్లా కన్వీనర్ కట్కూరి ప్రసాద్, కోకన్వీనర్ ధర్మారావు శ్రీనివాస్, కో కన్వీనర్ ఇరుకుల్లా కిరణ్ కుమార్, కో కన్వీనర్ అంబాల కుమార్, ముఖ్య సలహాదారులు తక్కలపల్లి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక గూడూరు మండల జర్నలిస్టుల ఐక్యవేదిక కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎల్లంకి.వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి చదువాల వీరస్వామి, గౌరవ సలహాదారు మంతెపురం.యాకయ్య ,కార్యదర్శి గొర్రె. భరత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జరిగిన సమావేశంలో అధ్యక్షులు ఎల్లంకి.వెంకటేష్ మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారదిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.తన నియమానికి సంహకరించిన మహబూబాద్ జిల్లా దళిత ఐక్య వేదిక కన్వీనర్ కట్కూరి ప్రసాద్,శ్రీనివాస్, కిరణ్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలోఅంబాలా.కుమార్, శ్రీనివాస్,ప్రేమ్ సాగర్,సునీల్,విజయ్ వెంకటయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

# లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'హగ్ ఏ బుక్ రీడర్స్ క్లబ్'

**- ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్**




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 24(నిజం న్యూస్)పుస్తకప్రియుల కోసం నర్సంపేటలోని లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో 'హగ్ ఏ బుక్ రీడర్స్ క్లబ్' ఏర్పాటు చేస్తున్నట్లు లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకులు, ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ తెలిపారు. పిల్లలు మరియు పెద్దలలో పుస్తక పఠనంపట్ల ఆసక్తిని పెంపొందించడం, భాషా నైపుణ్యాలు, భావవ్యక్తీకరణ సామర్థ్యాలను అభివృద్ధి పరచడం, పుస్తకాలు, కథల ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించడం, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం, సమూహంలో చర్చలు, అనుభవాలు పంచుకోవడం ద్వారా సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యాలుగా 'హగ్ ఏ బుక్ రీడర్స్ క్లబ్' ని నర్సంపేటలో ఏర్పాటు చేస్తున్నట్లు కాసుల రవికుమార్ అన్నారు.ఈ రీడర్స్ క్లబ్ లో పుస్తక ప్రియులు చేరవలసిందిగా కోరుతూ, పుస్తక పఠనాన్ని ఒక వేడుకగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. ప్రతినెల రెండవ శనివారం, నాలుగవ శనివారం నూతన పుస్తకాల పరిచయం, రచయితలచే సమావేశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రీడర్స్ క్లబ్ పోస్టర్స్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ గ్రామీణ గ్రంథాలయాల ప్రధాన నిర్వాహకురాలు కాసుల శోభారాణి, నర్సంపేట మాజీ ఎంపీపీ రుద్ర ఓం ప్రకాష్, ఉపాధ్యాయులు నందగోపాల్, గీతాంజలి పాఠశాల డైరెక్టర్ కిరణ్, శ్రీనివాస్, హరి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జూన్, 24, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్, (నిజం న్యూస్) మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా భాగ్యం అందించాలని సూచించారు హాస్పిటల్ లోని మెడికల్, ఫీవర్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, పిరియాడిటిక్ , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ధ్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్, హోమ్ కేర్లు తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారుహాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

# వి.ఎస్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో..ఆర్థిక సహాయం



రామగుండం జూన్ 24, (నిజం న్యూస్) గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని.గణేష్ నగర్ నివసిస్తున్న కట్కోజ్వల సదానందం చారికి,మంగళవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు, పురోహితులు, రామోఘల దామోదర్ శర్మ 25 కేజీల బియ్యం బ్యాగ్ ను అందించడం జరిగింది.అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. గత ఆరు నెలలుగా సదానందం చారి అనారోగ్యంతో.. బాధపడుతూ ఇంటికి పరిమితమై ఎలాంటి పని చెయ్యని పరిస్థితుల్లో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తమ సంస్థను సహాయం కోరగా,గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ బాధ్యులు పురోహితులు దామోదర్ శర్మ ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే సదానందం చారికి, ఆర్థిక సహాయం అందించాలని దాతలను సురభి శ్రీధర్ కోరారు.ఈ కార్యక్రమంలో.. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ బాధ్యులు చందనాల రాజేష్,45వ డివిజన్ సంస్థ ఆర్గనైజర్ గడవేన సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక.. దాడులపై ఇజ్రాయెల్ ప్రకటన

ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు, ప్రతిదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తమ దేశంపై ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ప్రతిగా తాము ఇరాన్‌లోని రాడార్ వ్యవస్థలపై దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ధృవీకరించింది.ఈ పరిణామాలపై నెతన్యాహు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. "కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఇరాన్ మా దేశంపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో క్షిపణులతో దాడులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా మేము అక్కడి (ఇరాన్) రాడార్

# జులై 9 సీఐటీయూ దేశ వ్యాప్త సా ర్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



జడ్చర్ల మే24, (నిజం చెపుతాం) సోమవారం నాడు, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్, లక్ష్మారెడ్డికి, కావేరమ్మపేట బస్తీ దవాఖానలో డాక్టర్ మ నుప్రియ కు సమ్మె నోటీస్ అందజేసిన అనంతరం జడ్చర్ల పట్టణం లో పురపాలక సంఘము కార్మికుల సమావేశంలో, జిల్లా సహాయకార్యదర్శి తెలుగు సత్యయ్య మాట్లాడుతూ శ తాబ్ద. కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాల తో సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కొత్త లేబర్ కో డ్ లనుతీసుకు వచ్చి వాటి అమలుకు బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాదనిమండి పడ్డారు, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 19(1ఊసి, 21,,24,39(%ణ%)కి విరుద్ధమని, కార్మికవ్యతిరేక కోడ్ లుఅమలుచేస్తే కార్మికులు రోడ్డునపడతారని, ఉ ద్యోగభద్రత ఉండదని తెలిపారు, కార్మికుల జీవితాలు ఆగం కావద్దన్న ఉద్దేశంతోనే కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ లు, అసోసియేషన్ లు, జులై 9తారీకు నాడు జరిగే సమ్మె లొ కార్మిక కర్షక సంఘాల నాయకులు, మరియు సభ్యులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్మికనాయకులు, కృష్ణ, మహేష్, విద్యాసాగర్, యాదమ్మ, అలువే ల,శివ లీల, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



గూడూరు ప్రతినిధి జూన్ 24 నిజం చెబుతాం 9 రోజుల్లో 9000 కోట్లు 70 లక్షల మంది రైతన్నలకు రైతు భరోసా నిధులను జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు కూడా తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టా వెంకన్న. గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి. మండల నాయకులు బుడిగ సతీష్. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. మండల కార్యదర్శి సూర గంగయ్య. జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి కోఆర్డినేటర్



జడ్చర్ల మే 24, (నిజం చెపుతాం)నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గంటా వంశీధర్ రెడ్డి వంశీ చారి లకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపి కేకు కటింగ్ చేయించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ దారా భాస్కర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మొక్కల పంపిణీ కార్యక్రమం....



జడ్చర్ల మే 24, (నిజం చెపుతాం)శ్రీ. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నుండి జన్మదినం వరకు జరగబోయే కార్యక్రమాలలో బాగంగా నేడు మహిళా మోర్చా మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి గారి అధ్వర్యంలో టీడీ గుట్ట లో అమ్మ పేరు తో ఒక మొక్క కార్యక్రమంలో మొక్కలు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. పద్మజా రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మరియు పర్యావరణ కమిటీ కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య పాల్గొని మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



జడ్చర్ల మే 24, (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గ యుత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గంటా వంశీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు జడ్చర్ల 14వ వార్డు లో ఆ కాలనీ నాయకులు మల్లిఖార్జున్ సత్యనారాయణ నాగరాజు వంశీధర్ గారికి శాలువా కప్పి కేక్ కట్ చేయించి కార్యకర్తల మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.అలాగే వంశీచారి గారికి కూడా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వంశీగారి పుట్టినరోజు వేడుకలలో 14 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లిఖార్జున్. సత్యనారాయణ. నాగరాజు. శాంతయ్య. జగదీశ్.తైసిన్ వెంకటేష్. రమేష్.కేశవులు శ్రీకాంత్.రవి తుమ్మల. సాయి. మధు. శ్రీకాంత్ గౌడ్. ఖలీల్. సునీల్. నాగ అనిల్ మరియు కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కొత్తగూడ, గంగారాం 108 అంబులెన్సు లను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్



కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 24(నిజం న్యూస్) కొత్తగూడ, గంగారాం మండలం లో ఉన్న 108 అంబులెన్సు లను ఆకస్మిక తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 108 అంబులెన్సును మేనేజర్ పరిశీలించారు.తనిఖీ సందర్భంగా అంబులెన్సులో ఉన్న మెడికల్ ఎక్విప్మెంట్, మందులు, ప్రాథమిక చికిత్సా సామగ్రి, వాహన శుభ్రత, డ్రైవర్ మరియు ఈ ఎం టి హాజరు, విధుల్లో నిబద్ధత వంటి అంశాలను గమనించారు.వాహనంలో ఎలాంటి లోపాలున్నా వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రజలకు అత్యవసర సమయంలో మంచి సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని మేనేజర్ పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయకుంటె డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తాం



రామగుండం జూన్ 24, (నిజం న్యూస్) మావోయిస్టుల తో సంభందాలు ఉన్నాయని,ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్,నగర కార్యదర్శి కనకరాజు లతో కలిసి ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని ఆయన విమర్శించారు.ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని,వారు ఎక్కడ నుండో రాలేదని,ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ,సిపిఐ ఆధ్వర్యంలో..రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు.అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని,ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని,అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వంకు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఐనా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని,2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు.అదే విధంగా దేశం లో సిపిఐ పార్టీ ఆవిర్భావం జరిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 2025 డిసెంబర్ 26 లోపు సిపిఐ జాతీయ, రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ మహాసభలను జరుపుకోవాలని,నూతన నాయకత్వం తో దేశ వ్యాప్తంగా ప్రజల సమస్యల్ని పరిష్కరించడం కోసం ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.అందులో భాగంగా ఈ నెల 28 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా నాలుగవ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి మహాసభ లను ప్రజలు కార్మికులు,పార్టీ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఏఐటియుసి ఉ ప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ మాట్లాడుతూ...సిపిఐ, ఏఐటియుసి ఉద్యమాల తో గోదావరిఖని పట్టణం అభివృద్ధి చెందిందని, జనగామ గ్రామ పంచాయతీ గా ఉన్నప్పుడు అన్ని వార్డుల్లో సిపిఐ గెలిచిందని ఆయన అన్నారు,నాటి నుండి నేటి వరకు ఎన్నో మార్పులు జరిగినా ప్రజల సమస్యల పై సిపిఐ పార్టీ తన పోరు సాగిస్తుందని ఆయన అన్నారు,త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో సిపిఐ పోటీ చేస్తుందని ఆయన అన్నారు.అదేవిధంగా సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ...ఈ నెల 22 న,జరిగిన సిపిఐ నగర మహాసభ లో నన్ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పార్టీ, యూనియన్ నాయకులకు, కార్యకర్తలకు దన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. అదేవిధంగా రామగుండం నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య,మాటేటి శంకర్,మడికొండ ఓదేమ్మ,మార్కపూరి సూర్య,తొడుపునూరి రమేశ్ కుమార్ సిరిసిల్ల మల్లేష్ పడాల కనకరాజు,ఎం ఏ గౌస్,గంగారపు చంద్రయ్య,ఉ ప్పులేటి తిరుపతి,అబ్దుల్ కరీం, జైపాల్ రెడ్డి,కల్వల జగన్,చిలుముల రాజయ్య,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు లేక 1962 సిబ్బంది విల విల...



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 24: భూపాలపల్లి జిల్లాలోని 1962 సిబ్బంది గత మూడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పత్రిక బృందానికి గోడు వెళ్లబోసుకున్నారు. 1962 సిబ్బంది వివరాల ప్రకారం.. కష్టానికి ఒక్కరోజు కూలి డబ్బులు ఇవ్వకపోతేనే అల్లాడిపోయే కుటుంబాలు, అందులో అరకొర జీతాలు ఆర్థిక స్తోమత లేని మధ్య తరగతి కుటుంబాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూగ జీవాలకు వైద్యం అందిస్తున్న పశు సంచార వాహన సిబ్బంది పరిస్థితి చెప్పలేనిది, తీరనిదిమాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాము అన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తామని అన్నారు. సకాలంలో జీతాలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని అన్నారు.

# సిబ్బంది కొరతతో బ్యాంక్ అధికారుల అవస్థలు.



## -రైతు భరోసా డబ్బుల కోసం బ్యాంకులో కిక్కిరిసిన జనం.

బయ్యారం:జూన్.24.(నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. దీనితో మండలంలో రైతులు బ్యాంకుల వద్ద వారి ఖాతాలోని డబ్బులు తీసుకునేందుకు రైతులు బ్యాంకుల వద్ద క్యూ కట్టారు.మండలంలో 29 జీపీలు 17 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి.రైతు కుటుంబాలకు సుమారుగా 22 కోట్ల రూపాయలను రైతు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం మంజూరు చేసింది.ఇంత వరకు బాగానే ఉన్నా మండల కేంద్రములోని ఎస్బిఐ బ్యాంకు వద్ద డబ్బుల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. బ్యాంకులో సరిపడా సిబ్బంది లేక రైతుల ఖాతాలో డబ్బుల తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నట్లు వారు తెలిపారు.బ్యాంకులో పర్మినెంట్ సిబ్బంది నలుగురు ఉండవలసి ఉండగా బ్రాంచ్ మేనేజర్,క్యాస్ ఇంచార్జి ఇద్దరు మాత్రమే విధులు నిర్వహించడం,క్లార్క్,ఫీల్డ్ ఆఫీసర్,పోస్టులు ఖాళీగా ఉండడంతో బ్యాంకులో సిబ్బంది కొరతతో బ్యాంకు అధికారులు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.బ్యాంకుకు వచ్చిన ఖాతాదరులకు సేవలు అందించడంలో, రైతులకు డబ్బులు చెల్లించడంలో ఇబ్బందులు లేకుండా ఉండాలంటే బ్యాంకులో తగిన సిబ్బందిని నియమించి ఖాతాదరులకు అసౌకర్యం లేకుండా చూడాలని ప్రజలు బ్యాంకు ఉన్నత అధికారులను వేడుకున్నారు.



# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం






**- ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం**
**- ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ**

ఏటూరునాగారం జూన్ 24,(నిజం చెపుతాం): గంజాయి, డ్రగ్స్ నిర్ములన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలనే ఉదేశ్యంతో మత్తుపదార్థాలకి,మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల, యువత చేతిలోనే ఉందని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మత్తు పదర్థాల నిర్మూలనా వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ విలేకరుల సమావేశం నిర్వహించారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్ములన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా ఏటూరునాగారం సబ్ డివిజన్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజ్ కుమార్ తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.

## మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**
**- మాదకద్రవ్యాల నివారణా వారోత్సవాల పోస్టర్లను విడుదల.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ అవగాహనా వారోత్సవాల్లో భాగంగా మిషన్ పరివర్తన్ మాదక ద్రవ్యాల సమాజ నిర్మూలనే లక్ష్యంగా రూపొందించిన గోడపత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు.విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు.డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,1టౌన్ సీఐ కరుణాకర్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి,ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారుడ్రగ్స్ నిర్మూలన సోల్జర్ గా నమోదుకు క్రింది లింక్ ఉపయోగించాలన్నారు.

# రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు...

**-రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖీ.**

బయ్యారం: జూన్. 24.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రమంతటా మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు వేదికలలోని రైతులతో రైతు భరోసా పథకంపై ముఖా-ముఖీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం,కొత్తపేట రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు.రైతు వేదికల్లో రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని పెద్దసంఖ్యలో రైతులు హాజరై ముఖ్య మంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.బయ్యారం రైతు వేదికలో వ్యవసాయ అధికారి రాంజీ,ఎమ్ పిడీఓ విజయలక్ష్మి,గంధంపల్లి కొత్తపేట రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బయ్యారం మండల తహశీల్దార్ సిహెచ్.నాగరాజు,ఆర్ఐ సాయి సందీప్,ఏఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ జూకంటి సీతారాం రెడ్డి,కారుబోతుల రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, బోడా సాయి క్రిష్ణ, సపవత్ రాందాస్,ఇస్మాయిల్,రైతులు కందేపూనేని సుధాకర్,చల్లా క్రిష్ణ,చాట్ల పాపారావు,బూరా శంకర్,భూక్యా బాలకిషన్,బూర శ్రీను,పెన్గొండ పుల్లయ్య,పుల్లూరి బాలరాజు,ధారా రఘుపతి,గుర్రం అన్నపూర్ణ,భర్మవత్ పద్మ రైతాంగం పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేద ప్రజలకు వరం



**- మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్**

చౌటుప్పల్ జూన్ 24 (నిజం చెపుతాం) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బుధవారం మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54000 రూపాయలు పొట్ట చంద్రశేఖర్ కు అందజేశారు.ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు మాధనీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

బయ్యారం:జూన్.24(నిజం చెపుతాం)ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హోమాన్ని అపాలని మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు ప్రారంభించాలని ఉత్తర భారతంలో ఏజెన్సీలో పోలీసు బలగాలను వెనక్కి రప్పించాలని ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల కనీజసంపదను కార్పొరేట్ సంస్థలకు బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం కోసమే ఆపరేషన్ కగార్ అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.జూన్ 25న వరంగల్ జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్వహించే రాష్ట్ర సదస్సుకు పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు 5 షెడ్యూల్ 6 షెడ్యూల్ లో ఉన్న భూభాగాలు అడవులపై ఆదివాసులకే హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చట్టాలు చెబుతున్నప్పటికీ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడతామని ప్రమాణం చేసిన మోడీ సర్కార్ వాటి అమలును తుంగలో తొక్కి దేశ సంపదను ముఖ్యంగా ఆదివాసి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బడా పెట్టుబడిదారులకు సామ్రాజ్యవాదులకు తెగ నమ్మటానికి చట్ట సవరణలు చేస్తూ ఆదివాసీల హక్కులను హరించి వేస్తూన్నారన్నారు.కనీస పౌర ప్రజాస్వామ్య హక్కులను హరించి వేస్తూ 2026 మార్చి చివరి నాటికి నక్సలైట్లను అంతమొందిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ ప్రకటనలు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నక్సలిజాన్ని అంతం చేయడం హిట్లర్ కే సాధ్యం కాలేదని గుర్తు చేసుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ మతోన్మాద మోడీ సర్కార్ ఆపరేషన్ కగార్ వెంటనే నిలుపుదలచేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆదివాసులపై చేస్తున్న అధర్మ యుద్ధాన్ని ఆపు చేయాలని డిమాండ్ చేశారు



## రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 24 (నిజం చెపుతాం)రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 16 నాడు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 9 వేల కోట్లు తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం సచివాలయం రాజీవ్ విగ్రం వద్ద ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 1600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫర్స్ ద్వారా రైతులు హాజరై వీక్షించగా వనపర్తి జిల్లాలోని 43 రైతు రైతు కేంద్రాల్లో రైతులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు.ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మదనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, రైతులు పెద్దమొత్తంలో కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామ రైతు వేదికలో పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనీ 196683 రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం జరిగిందని, సాంకేతిక కారణాల వల్ల లేదా మరే ఇతర కారణాల వల్ల డబ్బులు రాని వారు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుక్కొని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని సూచించారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా పామాయిల్ సాగు, చిరు ధాన్యాలు, కూరగాయల సాగు వంటి పంటలను సాగు చేసి లాభాలు ఆర్జించాలని తెలిపారు. వడ్లు వేస్తే మాత్రం సన్న రకం వడ్లు వేయాలని సూచించారు.

## జరుగుతున్న ముఖ్యమంత్రి గారి ముఖాముఖీ కార్యక్రమం



మహబూబాబాద్,జూన్,24,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లాలో పండుగ వాతావరణం లో జరుగుతున్న ముఖ్యమంత్రి గారి ముఖాముఖీ కార్యక్రమంపట్టణంలోని ఏటిగడ్డతండ, రైతువేదిక నుండి రైతులతో కలసి హాజరైన, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,లి వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస రావు, మురళీ, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలి

**- పస్రా సి ఐ జి.రవీందర్**



– యాంటీ నార్కోటిక్స్ వారోత్సవాల సందర్భంగా స్కూల్ లో స్టూడెంట్స్ కి యాంటి డ్రగ్స్ కి సంబంధించి వీడియో లను చూపెట్టి అవగాహన కల్పించిన పస్రా సి ఐ జి.రవీందర్ మరియు పస్రాఎస్సై ఏ. కమలాకర్ మాదకద్రవ్యాల దుర్వినియోగం–అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగ డ్రగ్–రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని, చల్వాయి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ లో స్టూడెంట్స్ కి డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరినామాలను వీడియో ద్వారా చూపించారు. అనంతరం వారికి జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి అనే సందేశాన్ని ఇచ్చారు . అనంతరం జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్"అనే సెల్ఫీ పాయింట్ వద్ద పసర సి ఐ, ఎస్సై మరియు ఇతర అధికారులు మరియు స్టూడెంట్స్ తో ఫొటోలు దిగి, లి"సే నో టు డ్రగ్ ఎస్ టు లైఫ్ అనే నినాదం చేశారు.గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712670086 కి లేదా 1908 కి లేదా డయల్ 100 లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు